దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

భాష్పాంజలి

సీనియర్ జర్నలిస్ట్ "సాక్షి లీగల్" రిపోర్టర్, మా ఆత్మీయులు అవనిగడ్డ సురేష్ గారి తండ్రిగారు కీ॥శే॥ అవనిగడ్డ ప్రకాష్ రావు గారు శుక్రవారం స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

-పేర్ల శ్రీరామ్ యాదవ్, వార్తా ప్రభ

విజయవాడ VIJAYAWADA	సంపుటి : 25 Vol.No : 25	సంచిక : 68 Issue No : 68	దినం : 13-6-2026 Date : 13-6-2026	శనివారం Saturday	పేజీలు : 8 Pages : 8	వెల : రూ.1/- Rs.1/-

ప్రజల నమ్మకాన్ని పొందాం... నిలబెట్టుకుంటాం

- ఎంతో చేశాం... మరింతగా అభివృద్ధి చేస్తాం
- కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేం
- మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధం
- కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్
- నాడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు... నేడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- రాజధానిపై మూడు ముక్కలాట...మావిగనో...? వాటికనో...?
- ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే కానీ పెత్తందారులు కాదు
- ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టను... చర్యలుంటాయ్
- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి



తిరుపతి, జూన్ 12 (వార్తాప్రభ) : 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పాగొట్టుకున్నాం..

"2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ.20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లిస్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించాం. ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మార్వో ఆఫీసు, ఆస్పత్రి, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టుకు పెట్టారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను, అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. గత పాలకుల హయాంలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారు. మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి పెట్టుబడుల్ని, ప్రాజెక్టుల్ని సాధిస్తున్నాం.

ప్రజాపాలనకు రెండేళ్లు...రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు-మంత్రి కొలుసు పార్థసారథి

తిరుమల,జూన్ 12 (వార్తాప్రభ) : 94శాతం స్ట్రైక్ రేట్ తో....164 సీట్ల పెను ప్రభంజనంతో...ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టి నేటికి రెండేళ్లు పూర్తి అయ్యిందని రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ, హౌసింగ్ మంత్రి కొలుసు పార్థసారథి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనాంతరం తనని కలసిన విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. గొడ్డలిపార్టీని, కాలకేయ దొంగలముఠాని 164అడుగుల గొయ్యితీసి ప్రజలే కప్పిపెట్టి తెలుగు ప్రజల సత్తాఏంటో దేశ రాజకీయాలకు అర్థమయ్యేలా చేసిన చారిత్రాత్మక రోజు. వైనాట్ 175అన్న వాళ్లకు ప్రతిపక్షహోదా కూడా ఇవ్వకుండా కేవలం 11సీట్లు ఇచ్చి....రాష్ట్ర ప్రజలే ప్రజాస్వామ్యం గొరవాన్ని పెంచిన రోజు. ఐదుకోట్ల ఆంధ్రులు తమ కలలు నెరవేర్చేది కూటమి ప్రభుత్వమే అని నమ్మి,సంచలనాత్మక తీర్పుతో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న సుదినం ఈరోజు అన్నారు. రెండేళ్ల ప్రజాప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి, ప్రజల మన్ననలు పొందుతూ ముందుకు సాగింది కూటమి ప్రభుత్వమన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు, ఒడిదుడుకులు, అధికారపిచ్చి పట్టిన దొంగలముఠా, దగాకోరు పార్టీ అసత్య ప్రచారాలు, అసత్య ఆరోపణల మధ్య అన్నింటినీ అధిగమించి ప్రజలకోసం నిలబడింది మన కూటమి ప్రభుత్వం. ప్రభుత్వాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిన ముఖ్యమంత్రి, విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు కి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువ మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి, రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులకు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండేళ్ల పాలనలో ప్రభుత్వానికి వెన్నంటి నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు, అభినందనలు, శుభాకాంక్షలన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రజల సహాయసహకారాలతో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.మంత్రి వెంట టి.డి.పి. సీనియర్ నాయకులు రొండి కృష్ణా యాదవ్, నేరుసు సతీష్,రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

రైతులు, కౌలురైతుల కి రూ. 2 లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలి..

- జూన్ 30న"ఛలో విజయవాడ "ను విజయవంతం చేయండి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపు.....

పెనుగంచిప్రోలు, జూన్ 12 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు వ్యవసాయ సంక్షోభంతో, పంటలకు కనీస ధరలు లభించకపోవడంతో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన రైతాంగాన్ని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా నివారించేందుకు తక్షణమే 'రుణ ఉపశమనం చట్టం' తీసుకురావాలని కోరారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలోని స్నేహా గార్డెన్స్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జి. ఈశ్వరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతు, కౌలురైతు సంఘాల నాయకులు పాల్గొని రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గత రెండేళ్ల వడ్డీ రాయితీ బకాయిలు రూ. 500 కోట్లు, 'మొంథా' తుఫాను నష్టపరిహారం బకాయిలు రూ. 411 కోట్లు వెంటనే విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు,కౌలురైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఇవ్వాల్సిన గత రెండేళ్ల బకాయిలు రూ. 3,200 కోట్లు వెంటనే చెల్లించాలిని, వారికి ఎలాంటి హామీలు లేకుండా పంట రుణాలు జారీ చేయాలని కోరారు. పట్టు రైతులకు రావాల్సిన రూ. 70 కోట్ల ఇన్సెంటివ్ బకాయిలను, అనకాపల్లి జిల్లా చోడవరం షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఉన్న రూ. 30 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి విజ్ఞప్తి చేశారు. 5 లక్షల మంది ఆధారపడిన చోడవరం ఫ్యాక్టరీలో క్రషింగ్‌ను వెంటనే ప్రారంభించాల డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రుణాలు ఇవ్వాలనీ, మొక్కజొన్న రైతులకు ధరల వ్యత్యాస పథకం కింద ఎకరానికి రూ. 21 వేలు నగదు చెల్లించాలని తోతాపురి మామిడి టన్నుకు రూ. 18 వేలు, బంగినపల్లి మామిడికి రూ. 25 వేల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వర్షాభావ పరిస్థితుల వల్ల దెబ్బతిన్న దానిమ్మ, బత్తాయి తోటలకు ఎకరానికి రూ. 5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ,ఆత్మహత్యలు చేసుకున్న బాధిత రైతు కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని పలు తీర్మానాలు చేశారు,?జూన్ 30న ఛలో విజయవాడ: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూన్ 30న నిర్వహించే 'ఛలో విజయవాడ' ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు, కౌలురైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు, రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

విజయవాడలో మరోసారి కాల్ మనీ కలకలం

- రూ.5 కోట్లకు రూ.21 కోట్లు చెల్లించాము
- ఇంకా డబ్బులు కావాలని వేధిస్తున్నారు
- పడిసిపి అండదండలతో మాపై దాడులు చేశారు
- హోం మంత్రి, సీపీ పలుమార్లు కలిశాను
- న్యాయం జరగకుంటే ఆత్మహత్యే శరణ్యం
- మహిళా వ్యాపారిని చాగర్ల గాయత్రి

విజయవాడ,జూన్ 12 (వార్తాప్రభ) : విజయవాడలో కాల్ మనీ వ్యవహారం మరోసారి కలకలం రేపింది. రూ.5 కోట్ల అప్పుకు ఇప్పటికే రూ.21 కోట్లు చెల్లించినప్పటికీ, ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని ఓ మహిళా వ్యాపారిణి చాగర్ల గాయత్రి ఆవేదన వ్యక్తం చేశారు.. వెనిగళ్ల హర్షవర్ధన్ అనే కాల్ మనీ వ్యాపారి తన ఇంట్లోకి చొరబడి తనపై దాడి చేయడంతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా బెదిరించి అసభ్యంగా ప్రవర్తించారని వారి నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. మాచవరం పోలీసులు కేసు నమోదు చేసిన ఇంతవరకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు. గాయత్రి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాగర్ల గాయత్రి మాట్లాడుతూ, తాను వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం నిర్వహిస్తున్నానని చెప్పారు. వ్యాపార అవసరాల కోసం 2017 నుంచి 2023 మధ్య కాలంలో వెనిగళ్ల హర్షవర్ధన్ అనే వ్యక్తి వద్ద నుంచి విడతల వారీగా మొత్తం రూ.5 కోట్ల వరకు అప్పుగా తీసుకున్నట్లు తెలిపారు.అప్పు ఇచ్చే సమయంలో భద్రత పేరుతో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్లు, ఆస్తుల ఒరిజినల్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం తన చిన్న కుమార్తెతో పాటు తన వ్యాపార భాగస్వామి నుంచి కూడా ఖాళీ చెక్కులు, పత్రాలు తీసుకున్నట్లు తెలిపారు. అప్పు తీసుకున్న నాటి నుంచి అసలు, వడ్డీ కలిపి మొత్తం రూ.21 కోట్లు చెల్లించినప్పటికీ పత్రాలు తిరిగి ఇవ్వకుండా, మరో రూ.5 కోట్లు బాకీ ఉందంటూ వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు పేర్కొన్నారు. తమ వద్ద ఉన్న పత్రాలు కావాలంటే అదనంగా డబ్బులు చెల్లించాలని, లేదంటే కోర్టు కేసులతో ఇబ్బందులు పెడతామని బెదిరించినట్లు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగానే మే 27న హర్షవర్ధన్ తన తండ్రి హరనాథ్‌తో కలిసి ఇంటికి వచ్చి తనపై, కుమార్తెలపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు సంబంధించిన ఆస్తి పత్రాలను వేరొకరికి బదలాయించే ప్రయత్నాలు కూడా జరిగాయని , అక్రమ రిజిస్ట్రేషన్ ను వెంటనే నిలుపుదల చేయాలని అధికారులను వేడుకున్నారు..తనకు చెందిన 22 ఎకరాల భూమితో పాటు అపార్ట్మెంట్ ను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. తాను వ్యాపారం నిర్వహిస్తున్న 11 ఎకరాల స్థలంలో ఉన్నటువంటి కార్మికులను బలవంతంగా బయటకు గెంటేసి ఆక్రమించుకున్నారని, అడిగితే కార్మికులపై తనపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాచవరం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు నిందితులపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, విజయవాడ పోలీస్ కమిషనర్ ను పలుమార్లు కలిసి తనకు జరిగిన అన్యాయంను వివరించడం జరిగిందన్నారు. ఎ డి సి పి సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్నారని, ఆయన అందతోనే నిందితులు తనపై దాడులకు పాల్పడటంతో పాటు బెదిరించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తనకు ఎ డి సి పి తో పాటు అధికార పార్టీకి చెందిన ముఖ్యనేతల అండదండలు ఉన్నాయని, తనను ఎవరు ఏం చేయలేరని ఆస్తి పత్రాలు ఇచ్చే ప్రసక్తే లేదని బెదిరిస్తున్నారని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఈ విషయంలో వెంటనే స్పందించి తన ఆస్తి పత్రాలు తనకు ఇచ్చే విధంగా సహాయం చేయాలని ఆమె అభ్యర్థించారు. పోలీసులు తనకు న్యాయం చేయని పక్షంలో ఆత్మహత్య శరణ్యమని తెలియజేశారు.

దేశం లో సామాజిక న్యాయం కనిపించడం లేదు - కామ్రేడ్ కాంగో..

పెనుగంచిప్రోలు,జూన్ 12 (వార్తాప్రభ) : దేశంలో ఎక్కడా సామాజిక న్యాయం కనిపించడం లేదని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ)ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కాంగో అన్నారు, ఎన్ టీ ఆర్ జిల్లా లోని పెనుగంచిప్రోలు మునేటి ఒడ్డున వున్న స్నేహా గార్డెన్ లో జరుగు రాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ రాజకీయ సైద్ధాంతిక తరగతుల శిబిరం లో జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శుక్రవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడి ప్రభుత్వం సామాజిక న్యాయం గురించి చెబుతున్న ఆచరణ లో కనిపించడం లేదన్నారు.దేశంలో పెట్టు బడి దారులు, వ్యాపారం వాణిజ్య వర్గాల కు కార్పొరేటర్లకు అనుకులంగా ఉందన్నారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకం గా పోరాటాలు చేయాలన్నారు. అనేక పోరాటల ద్వారా కమ్యూనిస్టులు చాల విజయాలు సాధించి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో విశేష పాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీపీఐ కార్యదర్శి జీ.ఈశ్వరయ్య, ఎన్.టీ.ఆర్. జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కి నేని వనజ, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పి. దుర్గా భవాని, నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి అంబోజి శివా జీ,రైతు సంఘం నాయకులు చుండూరు సుభారావు,సీనియర్ సీపీఐ నాయకులు వలం కొండ బ్రాహ్మం, పొన్నం నరసింహ రావు, చల్లాల శివాజీ, మండల సీపీఐ కార్యదర్శి కనక పూడి బాబురావు, పద్మాల వెంకటేశ్వర రావు, గడ్డం శ్రీను,పొన్నం జాన్సీ, వలం కొండ భాను తదితరులు పాల్గొన్నారు.ముందుగా వేదిక పై ప్రజా నాట్య మండలి నాయకులు ఆర్ పిచ్చయ్య బృందం విప్లవ గేయాలు అలరింప జేశారు.

వణుకుడు వ్యాధిపై 'యశోద' విజయభేరి..

● డీబీఎస్ శస్త్రచికిత్సలతో సరికొత్త ఆశాకిరణం ● మెదడు లోతుల్లో ప్రేరణ కలిగించే అత్యాధునిక శస్త్రచికిత్సతో అద్భుత ఫలితాలు ● హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి వైద్యుల అరుదైన ఘనత ● ప్రాణాంతక నాడీ సంబంధిత వ్యాధికి అమెరికా, భారత నియంత్రణ సంస్థల ఆమోదిత చికిత్స ● హుజూరాబాద్, కాజీపేటకు చెందిన ఇద్దరు రోగులకు సంపూర్ణ స్వస్థత ● విజయవాడ వేదికగా వివరాలు వెల్లడించిన వైద్య బృందం

విజయవాడ,జూన్ 12 (వార్తాప్రభ) : ప్రపంచవ్యాప్తంగా మానవాళిని తీవ్రంగా కలవరపెడుతున్న నాడీ వ్యవస్థ క్షీణత వ్యాధుల్లో అత్యంత సాధారణమైన పార్కిన్సన్ (వణుకుడు) వ్యాధి నియంత్రణలో హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి వైద్య బృందం విశేష నైపుణ్యాన్ని ప్రదర్శించింది. కదలికలను కట్టడి చేస్తూ మనిషిని శారీరకంగా కుంగదీసే ఈ తీవ్రమైన వ్యాధికి 'డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్' (మెదడు లోతుల్లో ప్రేరణ కలిగించే ప్రక్రియ – డీబీఎస్) అనే అత్యాధునిక శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా చెక్ పెట్టింది. శుక్రవారం విజయవాడ నగరంలోని ఒక ప్రముఖ హోటల్ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యశోద ఆసుపత్రి సీనియర్ నాడీ శస్త్రచికిత్స నిపుణులు, పార్కిన్సన్ వ్యాధి, కదలికల రుగ్మతల పరిశోధనా కేంద్రం క్లినికల్ డైరెక్టర్ వైద్యులు రూపమ్ బోర్గోహైన్ ఈ శస్త్రచికిత్సల విజయగాథను వెల్లడించారు. దేశవ్యాప్తంగా ప్రతి లక్ష మంది జనాభాలో సగటున నలభై రెండు నుంచి అరవై మంది వరకు ఈ వణుకుడు వ్యాధి బారిన పడి తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని గణాంకాలతో సహా వివరించారు. రక్తపోటు, మధుమేహం తరహాలోనే పార్కిన్సన్ అనేది జీవితాంతం వెన్నంటే ఉండే మొండి వ్యాధి అని, ఏటా దీని లక్షణాల తీవ్రత ప్రమాదకర స్థాయిలో పెరుగుతూ ఉంటుందని వైద్యులు స్పష్టం చేశారు. వ్యాధి నిర్ధారణ జరిగిన తొలి మూడు నాలుగు ఏళ్ల పాటు సాధారణ మందులతో కొంతమేర ఉపశమనం లభించినప్పటికీ, కాలక్రమేణా ఆ మందుల ప్రభావం

పూర్తిగా సన్నగిల్లుతుందని వెల్లడించారు. సరిగ్గా ఇలాంటి క్లిష్ట దశలో రోగుల పాలిట ఒకే ఒక్క ఆశాకిరణం ఈ డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ విధానమేనని స్పష్టం చేశారు. అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్-ఎఫ్ డీఏ) తో పాటు భారత ఔషధ నియంత్రణ సంస్థ (డీసీజీఐ) అధికారిక ఆమోదం పొందిన ఏకైక సమర్థవంతమైన చికిత్సా విధానం ఇదేనని ధృవీకరించారు. గత మూడు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అత్యంత సమ్మకమైన విధానంగా వాడుకలో ఉన్న ఈ ప్రక్రియ ద్వారా రోగుల జీవన ప్రమాణాలు అమాంతం మెరుగుపడతాయని వివరించారు. ఈ సంక్లిష్టమైన వైద్య ప్రక్రియలో భాగంగా మెదడులోని నిర్దిష్ట భాగంలో అత్యంత సూక్ష్మమైన విద్యుత్ వాహకాలను (ఎలక్ట్రోడ్లను) అమర్చి, వాటిని ఛాతీ భాగంలో ఉంచే ఒక చిన్న పరికరానికి అనుసంధానం చేస్తారు. దీని ద్వారా మెదడుకు అవసరమైన ప్రేరణలు అందించి వణుకుడు వ్యాధి లక్షణాలను సమర్థవంతంగా అరికడతారు. తాజాగా ఈ అత్యాధునిక విధానం ద్వారా ఇద్దరు రోగులకు యశోద ఆసుపత్రి వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. హుజూరాబాద్ ప్రాంతానికి చెందిన అశోక్ రెడ్డి గత మూడేళ్లుగా, కాజీపేటకు చెందిన సంగీత ఏడాది కాలంగా ఈ పార్కిన్సన్ వ్యాధి కోరల్లో చిక్కుకుని తీవ్ర అవస్థలు పడ్డారు. పరిస్థితి విషమించడంతో వీరు హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రిని ఆశ్రయించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పరిశీలించిన నిపుణులైన వైద్య బృందం, అత్యంత నైపుణ్యంతో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం ఈ ఇద్దరు రోగులు పూర్తిగా కోలుకుని అత్యంత ఆరోగ్యకరమైన సాధారణ జీవితాన్ని గడుపుతున్నారని ఆసుపత్రి వర్గాలు సగర్వంగా ప్రకటించాయి. అంతర్జాతీయ స్థాయి వైద్య ప్రమాణాలకు చిరునామాగా నిలుస్తున్న హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద ఆసుపత్రి, సుమారు రెండు వేల పడకల సామర్థ్యంతో రోగులకు అత్యున్నత స్థాయి వైద్య సేవలను చేరువ చేస్తోంది. ఎంతటి అరుదైన, ప్రాణాంతక మరియు సంక్లిష్టమైన వ్యాధులకైనా ప్రపంచ స్థాయి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అత్యంత సరసమైన ఖర్చుతో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని ఆసుపత్రి ప్రతినిధులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన ఈ కీలక మీడియా సమావేశంలో యశోద ఆసుపత్రికి చెందిన వైద్యులు రూపమ్ బోర్గోహైన్, రుక్మిణి మృదుల, ప్రసాద్ లతో పాటు హైటెక్ సిటీ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, మార్కెటింగ్ ప్రతినిధి ఆర్. శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ఆరాధ్య దైవం కాటమరాజు..

-- అఖిలభారత కాటమరాజు పరిరక్షణ సమితి అధ్యక్షుడు డాక్టర్ చింతల మోహన్ రావు.



నంద్యాల,జూన్ 12 (వార్తాప్రభ) : పక్కతిలోని ప్రతి జీవిని దేవుడు ప్రసాదించిన ప్రసాదంగా భావించి ప్రకృతిలోని సకల జంతువులను దైవంగా భావించి ప్రేమించిన కాటమరాజు తరతరాల వారికి ఆదర్శనీయమని అఖిలభారత కాటమరాజ పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ చింతల మోహన్ రావు పేర్కొన్నారు. మహానంది మండలం బుక్కాపురం సమీపంలోని రాళ్లపాడు వద్ద పొలాలలో పురాతన కాలం వెలసిన కాటమరాజు మరియు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు. గతంలో పూర్వకాలం నుంచి కాటమ రాజును దైవ స్వరూపంగా ప్రజలు పూజించేవారని పేర్కొన్నారు. కాటమరాజు పూజలు అందుకున్న ప్రాంతంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంట సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాటమరాజు కు ఆలయాలు కట్టి పూజలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి కాటమరాజు ఆలయ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు నాగన్న ,శ్రీను, శివ, పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను ఓర్పుతో పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో నరసాపురం ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో ఫ్రెండ్లీ పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ చుక్కల భూములు స్మశాన వాటికల అభివృద్ధి తదితర సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని చెప్పారు. 173 దరఖాస్తులు వచ్చాయని జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు ఎవరైనా ఓర్పుతో ప్రజల సమస్యలను తక్షణ పరిష్కారం చూపేందుకు చొరవ చూపాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల స్థలదాత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు(బుడ్డయ్య) సాదరంగా తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తోపాటు జిల్లా అధికారులందరినీ పూల జల్లుల మధ్య ఆహ్వానించారు. జెసి ఇలక్కియ, ఆర్డీవో కుమార్, ఎడి శశికళ, డి ఎల్ పి ఓ రమణ,ఎంపీడీవో చిన్న రాన్నాలు, మండల తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్,రామమోహన్, ఎస్ ఐ అర్జునరాజు, డి లక్ష్మణరావు ఏవో రాజ్యలక్ష్మి, విద్యుత్ శాఖ ఏఈ విజయ భాస్కర్, ఏపీవో రామారావు ఏపీఎం జమలయ్య హౌసింగ్ ఏఈ సత్యనారాయణ ఎంఈఓ శంకర్ ఈవో హరికృష్ణ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొర్లమండ కే రాజా, మురుగుల ప్రసాద్ నవీన్ వేమన స్టాలిన్ ప్రభాకర్ పలువురు జిల్లా మండల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు రైతు బజార్ ఏర్పాటుకు ఏపీఎస్ఆర్టీసీ చేతిలో నిరుపయోగంగా ఉన్న విస్సన్నపేట బస్టాండ్ స్థలాన్ని ప్రజల సౌకర్యార్థం రైతుబజార్ ఏర్పాటుకు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈనెల 30న చలో విజయవాడ విజయవంతం చేయాలి

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య

రాజాం,జూన్ 12 (వార్తాప్రభ) : ఈ నెల 30న విజయవాడలో ధర్నా చౌక్ రై వర్ణాతీతమణితాంగ సమస్యల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పెనుగంచిప్రోలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు పూర్తయినప్పటికీ రైతు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తూ, రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని , పంటలకు కనీస మద్దతు ధర దక్కడం లేదని, సిండికేట్ మార్కెట్ మాయాజాలం లో చిక్కుకొని రైతుల నష్టపోతున్నారని, అప్పులు ఊబిలో కూరుకు పోయి అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఇక కౌలు రైతుల పరిస్థితి వర్ణాతీతం అన్నారు. ఇటీవల అకాలవర్షాలకు కొన్ని ప్రాంతాల్లో తీవ్రంగా పంట నష్టపోయాయని, వారిని రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు జలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు..

తిరువూరు,జూన్ 12 (వార్తాప్రభ) : తిరువూరు మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచి రెండు సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి నియోజకవర్గము నుండి భారీగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పార్టీ శ్రేణులు మధిర రోడ్డు నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు స్వామి దాస్ సారధ్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ముఖ్యమంత్రి చంద్రబాబు డౌన్ డౌన్ వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్ చంద్రబాబు రాజీనామా చేయాలి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవికి పనికిరాడు చేతగాని ముఖ్యమంత్రి అంటూ నినాదాలు మిన్నంటాయి ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన జన సంద్రోహం

వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా చేయూత రవికుమార్‌కు ఘన సత్కారం

కాకినాడ,జూన్ 12 (వార్తాప్రభ) : వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చేయూత చారిటబుల్ సొసైటీ వ్యవస్థాపకులు చేయూత రవికుమార్‌ను జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వైడి రామారావు సభకు అధ్యక్షత వహించారు. సమాజ సేవలో విశేష కృషి,తలసేమియా బాధిత చిన్నారుల కోసం నిరంతరం రక్తదాన శిబిరాల నిర్వహణ, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కు అందిస్తున్న సహకారం, అలాగే వ్యక్తిగతంగా 64 సార్లు రక్తదానం చేసిన సేవలను గుర్తించి చేయూత రవికుమార్‌ను కలెక్టర్ హరేంధిర ప్రసాద్ శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో స్వచ్ఛంద రక్తదాతలు ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, రెడ్ క్రాస్ సెక్రటరీ శివ ప్రసాద్, వైద్యులు, స్వచ్ఛంద సేవకులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో సాధన చేస్తే విజయం తప్పకుండా వస్తుంది

- నిడమర్తీ చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య సలహాదారు శేష్ కుమార్

గన్నవరం, జూన్ 12 (వార్తాప్రభ) : క్రమశిక్షణ తో సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని నిడమర్తి చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య సలహాదారు శేషుకుమార్ అన్నారు. శుక్రవారం నాడు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యా సంవత్సరం తొలి రోజు జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొని కొద్దిసేపు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల కన్న తల్లి అమ్మ ఒడి ఒక్కటేనని చక్కటి విద్యా బుద్ధులతో విద్యా బోధనను ఉపాధ్యాయులద్వారా అవగాహన చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని శేషు తెలిపారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులకు నిడమర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిడమర్తి నాగేశ్వరావు బహుకరించిన సుమారు 6 వేల రూపాయల టిషర్టులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీల ద్వారా ఆయన అందజేశారు. నిడమర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలానే దృక్పథంతో విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు బహుకరించినట్లు తెలిపారు భవిష్యత్ లో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని నాగేశ్వరావు తెలిపారు. ఈ కార్యక్రమం వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, స్టాఫ్ సెక్రటరీ వి.వి రమణ కళాశాల అధ్యాపకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ పరిధిలో "సర్" కార్యక్రమం

గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) : వడ్ల మన్నాడు గ్రామ పరిధిలో ఉన్న ఓటర్లకి తమ ఓటు గురించి అవగాహన కలిగేలా మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు సందేశం ఇచ్చారు.బి.ఎల్.ఓ.లు బి.ఎల్. ఏ .ఇద్దరూ కలిసి గ్రామ పరిధిలో ఓట్లు గురించి శ్రద్ధ తీసుకోని ఓటర్లకు తెలియజేయాలని రమేష్ బాబు తెలియజేశారు. బయట పనుల కోసం వెళ్ళిన ప్రజలను ఆరా తీసుకొని తమ ఓటు ఎక్కడ ఉందో,లేదో తెలుసుకొని వారి ఓటు గురించి వాళ్ళకు తెలియజేసి, రెండు చోట్ల ఓటు ఉంటే ఎక్కడ మేపింగ్ జరుగుద్దో మొదట అక్కడే మీ ఓటు ఉంటుందని ఓటర్లకు అవగాహన కలిగేలా తెలియజేయాలని బి.ఎల్.ఓ. లకి మండల టీడీపీ ఉపాధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు ప్రత్యేకంగా చెప్పడం జరిగింది..ఒక ఫ్యామిలీ లో ఓట్లు రెండు, మూడు బూత్ ల్లో ఉంటే వాటిన ఫ్యామిలీ మొత్తం ఒకే బూత్ లో ఉండేటట్లు చూడాలని రమేష్ బాబు ఆదేశించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ ఓటు కాపాడుకోవాలని,తమ ఓటు లేకపోతే ఎంత నష్టమో ప్రజలకు రమేష్ బాబు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.బి ప్రసాదలు, బెల్లంకొండ ఏడుకొండలు, గరికిపాటి రాంబాబు,,శేషం గోపి,తోట చిన్నారి,కాగిత విజయసారది, తోట రమేష్,కాగిత రాంబాబు,కొణతం పెద్ది రాజులు, రాము ,చొరగుడి పూర్ణ, గరికిపాటి నాగేశ్వరరావు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బుడ్డయ్యకు పుష్పాభిషేకం చేసిన ఎమ్మెల్యే కొలికపూడి

విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) : నేటి సమాజంలో ఇద్దరు వ్యక్తుల మధ్య ఏదో జరిగిందని జరుగుతోందని జరగాలని కోరుకునే వాళ్ళు కొంత శాతం ఉంటేనే ఉంటారు. అయితే అందరూ అలా ఉండారని నిరూపించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలు లోకి వెళితే సర్వ సాధారణంగా రాజకీయాలలో టీ కప్పులో తుఫాన్ వలే ఒక్కొక్కసారి ఇద్దరి మధ్య కొందరు వ్యక్తులు చేసే ప్రచారం వలన మనస్పర్ధలు వస్తూ ఉండటం సహజంగా జరుగుతూనే ఉంటుంది. తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావుల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగభగ మండుతోందన్న ప్రచారాన్ని ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం చేయడం జరిగింది. వాస్తవిక ప్రపంచంలో గురుకుల పాఠశాలలో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తిరువూరు శాసన సభ్యులు కొలకపూడి శ్రీనివాసరావును గురుకుల పాఠశాల స్థలదాత అయిన సుబ్రహ్మణ్యేశ్వర రావు(బుడ్డయ్య) పూల జల్లుల మధ్య ఘనంగా ఆహ్వానించగా అదే సమయంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు బుడ్డయ్యకు తిరిగి పుష్పాభిషేకం చేయటం పరిసర ప్రాంత వాసులను ఒకపక్క ఆశ్చర్యాన్ని మరోపక్క ఆనందాన్ని కలుగజేసిందని సర్వత్రా అనుకుంటున్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, జెసి ఇలాకియా జిల్లా మండల అధికారులతో ఎమ్మెల్యే శ్రీనివాసరావు మరియు బుడ్డయ్య కలిసి మొక్కలు నాటడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

వీరవల్లి ఎస్ ఐ సత్యం సురేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

హనుమాన్ జంక్షన్,జూన్ 12 (వార్తాప్రభ) : వీరవల్లి పోలీసు స్టేషన్ , ఎస్ఐ సత్యం సురేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో భాగంగా, మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోను తీసుకొని వారిపై కేసు నమోదు చేసి, వారిని నూజీవీడు మెజిస్ట్రేట్ వద్ద హాజరపరచగా సదరు ముగ్గురు ముద్దాయిలు నేరం అంగీకరించడంతో, మెజిస్ట్రేట్ ఎం.ఏ. తంబి కుమార్ ఒక్కొక్క వ్యక్తికి పది వేల రూపాయలుచొప్పున జరిమానా విధించి రెండోసారి మద్యం తాగి వాహనం నడిపి దొరికినట్లైతే మీ వాహనాలను సిజ్ చేసి, 30 రోజులు జైలు శిక్ష, రెండు విధించబడతాయని వారికీ తెలియజేశారు.

టీచర్లు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

● లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి ● ఉపాధ్యాయుల కోసం 'మూవ్-నరిష్-బ్రీత్' ఆరోగ్య శిబిరం ● ఎముకలు, కీళ్ల పరీక్షలకు ఉచిత వైద్య సేవలు

విశాఖపట్నం,జూన్ 12 (వార్తాప్రభ) : ఉపాధ్యాయులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలవంటి వారని, విద్యాబోధనలో గంటల తరబడి నిలబడి పనిచేసే వారు కాబట్టి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఎముకలు, కీళ్లు బలంగా ఉండటంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని ఆమె సూచించారు. లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో గ్రీన్ సిటీ స్కూల్ సహకారంతో ఉపాధ్యాయుల కోసం "మూవ్-నరిష్-బ్రీత్" (కదలండి--పోషణ పొందండి--శ్వాసించండి) పేరుతో ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎముకలు, కీళ్ల ఆరోగ్యం, సరైన ఆహారపు అలవాట్లు, యోగా ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, మొత్తం 50 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల ఆహారం, వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం పై నిపుణులు సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణితో పాటు క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని, డాక్టర్ రాధిక, పోషకాహార నిపుణులు మాధురి, క్రాంతి, జి.ఎన్.ఎమ్ సిబ్బంది భాగ్యలత, పవని, లీ ఫార్మా బృంద సభ్యులు, గ్రీన్ సిటీ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారిణి

-డి ఎం ఎఫ్ విజయ కుమారి

విస్సన్నపేట,జూన్ 12 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని ఎరువులు పురుగు మందులు మరియు విత్తనాలు షాపులను జిల్లా వ్యవసాయ అధికారిణి డి ఎం ఎఫ్ విజయ కుమారి తమ బృందంతో తనిఖీలు చేశారు. యూరియా డిఎపి నిల్వలను పరిశీలించారు ఏపీ ఎంఎస్ యాప్ ద్వారానే అమ్మకాలు జరపాలని నిబంధనలో పాటించిన వారిపై చర్య తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ శశికళ ఏవో రాజలక్ష్మి పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపన్నహస్తం సీఎం సహాయ నిధి.- ఏం.ఎల్.ఏ.గాంధీ

శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్-ఎల్వోసీ) ద్వారా మంజూరైన రూ. 8.50 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు .అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు.వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీకి చెందిన రత్నకుమారికి రూ. 4.50 లక్షలు,ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళినగర్ కాలనీకి చెందిన పార్వతికి రూ. 4 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు.ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స పొందలేని నిరుపేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోందని,ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందని తెలిపారు.వైద్య చికిత్స కోసం సహకరించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ్ రెడ్డి, శర్మ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిజిపిఎస్సి వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచాలని వినతి.

- పాల్గొన్న ఎమ్మెల్యేలు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,వివేకానంద గౌడ్

ఎల్బీనగర్/ వార్తప్రభ(జూన్12): టీజీపీఎస్సీ నోటిఫికేషన్లలో గరిష్ట వయోపరిమితిని 44 నుండి 46 ఏళ్లకు పెంచాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు.గత జీవో 42 ప్రకారం ఉన్న 46 ఏళ్ల పరిమితిని, జీవో 86 ద్వారా 44 ఏళ్లకు తగ్గించడం వల్ల ఉన్నత విద్యార్హతలు (పిజి ,పిహెచ్.డి) ఉండి, సుదీర్ఘ విరామం తర్వాత వచ్చే డిఇఓ, డిగ్రీ లెక్చరర్ ఉద్యోగాలకు అభ్యర్థులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, నిరుద్యోగులపై భారం తగ్గించేందుకు దరఖాస్తు రుసుమును రూ. 1000 నుండి రూ. 100కు తగ్గించాలని, అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గండి మైసమ్మ చౌరస్తాలో తృటిలో తప్పిన భారీ ప్రమాదం: బోల్తా పడ్డ నీళ్ల ట్యాంకర్

బౌరంపేట నుండి బహదూర్ పల్లి వెళ్తుండగా ఘటన..

డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటున్న జనం

వాహనాల ఛాయాచిత్రాలకే (ఫోటోలకే)

పరిమితమవుతున్నారంటూ ట్రాఫిక్ పోలీసులపై ఆగ్రహం



దుండిగల్, జూన్ 12, (వార్తాప్రభ) : దుండిగల్ పరిధిలోని బిజీగా ఉండే గండి మైసమ్మ చౌరస్తాలో శుక్రవారం ఉదయం ఒక భారీ ప్రమాదం తృటిలో తప్పింది. బౌరంపేట వైపు నుండి బహదూర్ పల్లి వైపు వెళ్తున్న ఒక నీళ్ల ట్యాంకర్ (ట్రాక్టర్) చౌరస్తా మలుపు వద్ద ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ఘటనతో రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు, స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

అదుపుతప్పి పల్టీ కొట్టిన వాహనం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం సుమారు పదకొండు గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. నీళ్లతో వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ చౌరస్తా వద్దకు రాగానే ఒక్కసారిగా వాహన చక్రాన్ని (స్టీరింగ్‌ను) తిప్పాడు. దీంతో వేగాన్ని అదుపు చేయలేకపోవడంతో నీళ్ల ట్యాంకర్‌తో కూడిన ఆ వాహనం రోడ్డుపైనే పక్కకు పల్టీ కొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు వాహనం నడుపుతున్న వ్యక్తి (డ్రైవర్) సీటులో నుంచి గాల్లోకి ఎగిరి అవతలి వైపు పడ్డాడు. అతనికి స్వల్ప గాయాలవ్వడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం జరిగిన సమయంలో అదృష్టవశాత్తు ఆ వాహనం వెనుక మరే ఇతర ద్విచక్ర వాహనాలు గానీ, ప్రయాణికులు గానీ లేకపోవడంతో ఒక పెద్ద ప్రాణాపాయం తప్పిందని, లేదంటే భారీగా ప్రాణనష్టం జరిగి ఉండేదని అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు.

మద్యం మత్తులోనే డ్రైవింగ్ సదరు డ్రైవర్ తీవ్ర నిర్లక్ష్యంగా, మితిమీరిన వేగంతో వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తోటి వాహనదారులు స్పష్టం చేస్తున్నారు. మలుపు వద్ద కనీస వేగ నియంత్రణ లేకుండా అంతలా తిప్పాడంటే అతడు కచ్చితంగా మద్యం మత్తులో ఉండి ఉంటాడనే అనుమానాలను పలువురు వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగానే ఈ ప్రాంతంలో నీళ్ల ట్యాంకర్లు నడిపే వ్యక్తులు సమయపాలన పేరిట రోడ్లపై అత్యంత వేగంగా, ఇష్టారాజ్యంగా వాహనాలను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పోలీసుల తీరుపై ప్రజల అసహనం ఇంత పెద్ద ఎత్తున రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నా, రద్దీగా ఉండే చౌరస్తాలలో రవాణా నియంత్రణ (ట్రాఫిక్) పోలీసులు మాత్రం తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై చర్యలు తీసుకోవడం, వేగాన్ని నియంత్రించడం వంటివి పక్కనబెట్టి, కేవలం వాహనాల ఛాయాచిత్రాలు (ఫోటోలు) తీసి జరిమానాలు వేయడానికి మాత్రమే పోలీసులు పరిమితమవుతున్నారని ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇష్టారాజ్యంగా తిరిగే ఇలాంటి భారీ వాహనాల వేగానికి అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

మౌలిక వసతుల మెరుగుదలకై కోట్లాది రూపాయల నిధులు!!

● రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వ్యవస్థలు, పార్కులు ● అభివృద్ధి దిశగాపట్టణ ప్రగతి ప్రణాళిక ద్వారా సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ● ప్రజల సహకారంతో ఆదర్శ నియోజకవర్గం లక్ష్యంగా కృషి ● శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి) రామగుండం నియోజకవర్గ అభివృద్ధి యాత్రలో మరో ముఖ్య ఘట్టం వీర్లపల్లిలో చోటు చేసుకుంది. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ శుక్రవారం 21వ డివిజన్ పరిధిలో విస్తృత పర్యటన నిర్వహించి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. కాలనీల్లో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ప్రతి వార్డులో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రగతి ప్రణాళిక ద్వారా వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వ్యవస్థలు, పార్కులు, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సింగరేణిలో భారీ బొగ్గు స్కాం!!

● 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఫేక్ ● బొగ్గు లేదు..? అంతా కాగితాలపై మాయాజాలమే..? ● లేని బొగ్గుకు రాయల్టీ ఎలా చెల్లిస్తున్నారు ● సీబీఐ విచారణ జరపాలి ● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది ● మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)సింగరేణిలో భారీ బొగ్గు కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఓపెన్ కాస్ట్ 5 గనిలో బొగ్గు నిల్వలు పరిశీలించిన కొప్పుల మాట్లాడుతూ, సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఆర్జీవన్ పరిధిలో 6లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని యాజమాన్యం చెబుతుండగా, వాస్తవానికి ఓపెన్ కాస్ట్ 5 లో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వలు కూడా లేవని, ఇదే పరిస్థితి దాదాపు అన్ని సింగరేణి ఏరియాలలో ఉంది అని తీవ్రంగా విమర్శించారు. ఇదే లేని బొగ్గును కాగితాలపై ఎలా సృష్టించారో, దానికి సంబంధించిన రాయల్టీలు ఎలా చెల్లించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర సీబీఐ విచారణ జరిపితే అసలు నిజాలు బయటపడతాయని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజలను నట్టేట ముంచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. సింగరేణి యాజమాన్యం పచ్చి అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఓబీ కాంట్రాక్టులు, సోలార్ ప్లాంట్లు, డిటోనేటర్ కొనుగోళ్లు, బొగ్గు ఆధారిత విద్యుత్ సంస్థలకు సంబంధించిన లావాదేవీలు సహా అనేక రంగాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజా సంపదను కొందరి ప్రయోజనాల కోసం దోచుకునే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సింగరేణి కార్మికుల జీవితాలతో పాటు ఈ ప్రాంత ఆర్థిక అభివృద్ధితోనూ ఆటలాడుతున్నారని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. సింగరేణి సంస్థ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెంట టిబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తదితరులు పాల్గొని సింగరేణిలో జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ ఘాతానికి మూడు పాడి గేదెలు బలి!!

● కన్నీరుమున్నీరవుతున్న రైతులు ● ఈదురు గాలుల బీభత్సానికి తెగిపడిన కరెంట్ తీగలు ● కంటి ముందే జీవనాధారం కోల్పోయిన సుందిళ్ల నిరుపేద రైతులు ● బాధితులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని విద్యుత్ శాఖకు డిమాండ్

పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)కంటికి రెప్పలా చూసుకుంటూ, తమ కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన పాడి పశువులు ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ రైతుల ఇళ్లల్లో తీవ్ర విషాదం నిండింది. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ గ్రామం గోదావరి నది ఒడ్డున ఉన్న పొలాల్లో గురువారం వీచిన ఈదురు గాలుల బీభత్సానికి విద్యుత్ పరివర్తకం (ట్రాన్స్‌ఫార్మర్) ఎల్టీ లైన్‌కు సంబంధించిన ఇన్సులేటర్ పూర్తిగా దెబ్బతినిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ తీగలు తెగి పొలాల్లో పడిపోగా, ఆ సమయంలో అక్కడ మేత మేస్తున్న సుందిళ్ల గ్రామానికి చెందిన రైతు సుంకరి బాలకృష్ణకు చెందిన రెండు సూడి గేదెలు (విలువ ఒక లక్షా అరవై వేల రూపాయలు), అలాగే అదే గ్రామానికి చెందిన మరో రైతు సుంకరి రమేష్‌కు చెందిన ఒక సూడి గేదె (విలువ ఒక లక్షా యాభై వేల రూపాయలు) ఆ ప్రాణాంతక విద్యుత్ తీగలను తాకాయి. రెప్పపాటు కాలంలో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన ఆ మూడు పాడి గేదెలు అక్కడికక్కడే విగతజీవులుగా పడిపోవడం చూసి స్థానిక రైతులు తల్లడిల్లిపోయారు. తమ సర్వస్వాన్ని కోల్పోయిన బాధతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా, సమాచారం అందుకున్న ఆరవ డివిజన్ కార్పొరేటర్ శ్యామని వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పశువైద్యులు వచ్చి మృతి చెందిన గేదెలకు శవపరీక్ష (పంచనామా) నిర్వహించగా, కన్నీటి వీడ్కోలు మధ్య రైతుల సమక్షంలోనే వాటిని పూడ్చిపెట్టారు. ఈ గుండెలవిసే ఘటనపై కార్పొరేటర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆ నిరుపేద రైతుల పొట్ట కొట్టవద్దని, మరణించిన పాడి గేదెల అసలు అంచనా విలువ మూడు లక్షల పది వేల రూపాయలను నష్టపరిహారంగా అందించి ఆ కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

అక్రమ ఆక్రమణలు, అనధికార వసూళ్లు పై దర్యాప్తు చేసి, చర్యలు తీసుకోండి.

అధికారులకు జనం కోసం సంస్థ వినతి

శేరిలింగంపల్లి,జూన్ 12 (వార్తాప్రభ):దీప్తిశ్రీనగర్ కాలనీలోని పార్కు స్థలంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న కబ్జాలు, అక్రమ వసూళ్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' సంస్థ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగం రాజశేఖర్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్,మియాపూర్ డిప్యూటీ కమిషనర్‌లకు ఫిర్యాదు చేశారు.సెల్ఫ్ డిక్లేర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న వ్యక్తి అసోసియేషన్ పేరుతో పార్కు స్థలంలో కబ్జాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే కాలనీలో, పార్కు పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారులను ఏర్పాటు చేయడం,పార్కు చుట్టూ ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలను అధికారులు పరిశీలించాలని కోరారు.ప్రజా అవసరాల కోసం కేటాయించిన పార్కు స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అక్రమ ఆక్రమణలు, అనధికార వసూళ్లపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని 'జనం కోసం' ప్రతినిధులు డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి పార్కు స్థలాన్ని కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

ఆరోగ్యమే పోలీస్ బలం!!

ఫిట్‌గా ఉంటేనే విజయం

పరేడ్‌లో సీపీ అంబర్ కిషోర్ సందేశం

పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 12 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం అర్మ్డ్ సిబ్బందికి వారాంత పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గౌరవ వందనం స్వీకరించి సిబ్బంది ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం మాట్లాడిన ఆయన పోలీస్ విధుల్లో శారీరక దారుఢ్యం అత్యంత కీలకమని, ప్రతి అధికారి, సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధులతో పాటు నిత్య విధుల్లోనూ అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. సుమారు వంద మంది పాల్గొన్న పరేడ్ విజయవంతంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఫిట్‌గా ఉంటేనే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించగలమని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్లు, వ్యాయామం, విశ్రాంతిపై దృష్టి పెట్టాలని సూచించారు. సిబ్బంది ఆరోగ్య రక్షణ కోసం తరచూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, త్వరలో మెగా మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మహిళా పోలీసుల చురుకైన భాగస్వామ్యాన్ని అభినందిస్తూ శాఖలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో మహిళా పోలీసుల కోసం ప్రత్యేక ప్లాటూన్ల ఏర్పాటుపై కూడా పరిశీలన జరుగుతోందన్నారు. ఆరోగ్యకరమైన పోటీ సిబ్బంది పనితీరు మెరుగుపరుస్తుందని పేర్కొన్న కమిషనర్, పరేడ్ మొత్తం సంతృప్తికరంగా సాగిందని అభిప్రాయపడ్డారు.

కీసర సర్కిల్‌లో వర్షాకాల ముందస్తు జాగ్రత్తలపై సమీక్షా సమావేశం

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యం

డిప్యూటీ కమిషనర్ రామలింగం

హాజరైన ఇంజనీరింగ్, శానిటేషన్, విద్యుత్, హైడ్రా విభాగాల అధికారులు

జవహర్ నగర్, జూన్ 12:(వార్తా ప్రభ)రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై కీసర సర్కిల్ పరిధిలో శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా దమ్మాయిగూడ వార్డు ఆఫీసు నందు డిప్యూటీ కమిషనర్ రామలింగం అధ్యక్షతన 'మాన్సూన్ ప్రిపేర్డ్‌నెస్' (వర్షాకాల ముందస్తు సన్నద్ధత) పై ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఇంజనీరింగ్, శానిటేషన్ (శుభ్రత), విద్యుత్, మరియు హైడ్రా తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రామలింగం మాట్లాడుతూ,వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి. రోడ్లపై నీరు నిలవకుండా చూడటం, డ్రైనేజీల పూడికతీత, విద్యుత్ లైన్ల భద్రత, మరియు లోతట్టు ప్రాంతాల పట్ల ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలి. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన జాగ్రత్తలుసూచనలు పాటించాలన్నారు.ఈ సమావేశంలో మెయింటెనెన్స్ డి.ఇ మాధవ చారి , ఎస్.డబ్ల్యూ.ఎమ్ డి.ఇ సంతోష్ , వివిధ విభాగాల ఎ.ఇ లు, హైడ్రా డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు శానిటేషన్ ఎస్.ఎఫ్.ఏ లు తదితరులు పాల్గొని, వర్షాకాల ప్రణాళికలపై చర్చించారు.

మెట్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ బాడీ మండలి సమావేశంలో పాల్గొన్న డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, ఈ సమావేశంలో మెట్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మల్లపల్లి నరసిములు యాదవ్, మరియు వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,మరియు కమిటీ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు. **కీసర, జూన్ 12:(వార్తా ప్రభ)**

సంపాదకీయం

నెహ్రూ వర్సెస్ మోడీ...పని దినాలు కొలమానమా ?

ఈ దేశంలో అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా నరేంద్ర మోడీ కొత్త రికార్డు క్రియేట్ చేశారు. 2026 జూన్ 10తో ఆయన ఎలెక్టెడ్ ప్రైమ్ మినిస్టర్ గా తొలి ప్రధాని పండిట్ నెహ్రూ రికార్డుని అధిగమించారు. 1952 మే 12 నుంచి 1964 మే 27 దాకా సుదీర్ఘంగా నెహ్రూ ఈ దేశాన్ని పాలించారు. మూడు సార్లు ఆయన ప్రధానిగా ప్రమాణం చేశారు. ఆ విధంగా చూస్తే నెహ్రూ మొత్తం పని దినాలు 4,398 గా చరిత్రలో నమోదు అయి ఉంది. ఇక నరేంద్ర మోడీ విషయానికి వస్తే ఆయన 2014 మే 26న ప్రధానిగా తొలిసారి ప్రమాణం చేశారు. ఈ రోజుకీ ఆయన కొనసాగుతున్నారు. మోడీ కూడా మూడు సార్లు ప్రధానిగా ప్రమాణం చేశారు. జూన్ 10తో ఆయన ప్రధానిగా 4,399 నెహ్రూ నంబర్ ని దాటేశారు అన్న మాట. ఇంకా మోడీ మరో మూడేళ్ళ పాలన పూర్తి చేసుకోనున్నారు. అంటే 2029 ఎన్నికల నాటికి సుమారుగా మరో వేయి రోజులు అయినా ప్రధానిగా ఉంటారు. ఆ లెక్క కూడా తీసుకుంటే మోడీని ఇప్పటిలో ఈ రికార్డు విషయంలో అధిగమించే వారు ఎవరూ ఉండరు అనది వాస్తవం. ఇక 2029 లో కూడా మోడీ గెలిచి మరో అయిదేళ్ళు అంటే 1825 రోజులు కూడా ఫుల్ టెర్మ్ కొనసాగితే మోడీ రికార్డు శాశ్వతం అయినా ఆశ్చర్యం అయితే లేదు.అయితే నెహ్రూ కంటే అత్యధిక కాలం పాలించిన ప్రధానిగా మోడీ రికార్డుని సాధించడాన్ని మేధావులు ప్రజాస్వామ్య ప్రియులు అంగీకరిస్తూనే ఇద్దరికీ పోలిక పెట్టడం సమంజసమేనా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఇలా ఎందుకు అంటే నెహ్రూ ఈ దేశానికి ప్రధానిగా ఉన్న కాలం వేరు. మోడీ ఉన్న కాలం వేరు. అప్పటి పరిస్థితులు వేరు, ఇపుడు వేరు అని గుర్తు చేస్తున్నారు. నెహ్రూ ప్రధాని అయ్యేనాటికి ఈ దేశ జనాభా 35 కోట్లుగా ఉంది. అయితే ఆహార ధాన్యాలకే దేశం కరవుతో ఇబ్బంది పడుతోంది. అంతే కాదు విద్య వైద్యం, వ్యవసాయం పారిశ్రామిక రంగం నీటి వనరులు ఇలా ఏది చూసినా అన్ని విధాలుగా ఇబ్బందులు సమస్యలే ఉన్నాయి. అయితే నెహ్రూ తన పన్నెండేళ్ళ పాలనలో పంచ వర్ష ప్రణాళికలు రూపొందించి దేశానికి చేసిన సేవలు ఆహార ధాన్యం విషయంలో స్వయం సమృద్ధి సాధించిన అంశాలను అంతా ఇపుడు గుర్తు చేస్తున్నారు. అంతే కాదు హరిత విప్లవరం పారిశ్రామిక విప్లవం శాస్త్ర సాంకేతిక విప్లవానికి నెహ్రూ వేసిన పునాది చూపిన దారులు కూడా గొప్పవని అంటున్నారు.నెహ్రూని అంతా ఆధునిక భారత నిర్మాతగా చెబుతారు.ఆయన పాలనలో అన్ని రంగాలు పరుగులు తీశాయి. ముఖ్యంగా ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్, యూజీసీ, ఎన్సీఈఆర్టీ, సీఎస్ ఐ ఆర్, ఎన్ పీఎల్, ఎన్సీఎల్, సైల్, భెల్, హెచ్ ఎల్, ఎల్ సి, ఎన్ ఎం డీసీ, హెచ్ ఎం టీ ఇలాంటివి ఎన్నో వచ్చాయని గుర్తు చేస్తున్నారు. అంతే కాదు భిలాయ్ స్టీల్ ప్లాంట్, రూర్కెలా స్టీల్ ప్లాంట్, దుర్గాపూర్, బొకారో స్టీల్ ప్లాంట్ నెహ్రూ హయాంలో వచ్చాయని అంటున్నారు. అంతే కాదు దేశంలో అతి పెద్దదైన బాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాఖండ్ డ్యామ్, నాగార్జున సాగర్ డ్యామ్ వంటివి కూడా నెహ్రూ పాలనలో వచ్చాయని చెబుతున్నారు. దామోదర్ వాలీ కార్పోరేషన్, చెంబై వాలీ ప్రాజెక్ట్, హిందూస్థాన్ యాంటీబయోటిక్స్, భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్, మేజగాన్ డాక్, డీఆర్ డీవో, బార్క్, ప్లానింగ్ కమిషన్, ఫైనాన్స్ కమిషన్ వంటివి నెహూ దార్శనికతకు నిదర్శనాలుగా చెబుతున్నారు.మరి పన్నెండేళ్ళ మోడీ పాలనలో కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఎన్ని అని ప్రశ్నిస్తున్నారు. అంతే కాదు ఉన్న వాటిని ప్రైవేటు చేస్తున్నారని కూడా మేధావులు విమర్శిస్తున్నారు. పరిశ్రమలను ఆధునిక దేవాలయాలుగా నెహ్రూ పేర్కొంటే వాటిని ప్రైవేట్ పరం చేయడం ప్రస్తుతం జరుగుతోంది అని ఆక్షేపిస్తున్నారు. బాక్రానంగల్ వంటి భారీ ప్రాజెక్ట్ ఒక్కటి అయినా మోడీ హయాంలో కట్టారా అని అడుగుతున్నారు. అలాగే అనేక కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు కానీ అణు పరిశోధనకు శ్రీకారం కానీ నెహ్రూ ఏలుబడిలోనే జరిగిందని గుర్తు చేస్తున్నారు. అందువల్ల పని దినాలు కొలమానాలు కావని పని తీరే ఎపుడూ చరిత్రలో ఉంటుందని కూడా చెబుతున్నారు. మరి దీని మీద బీజేపీ వర్గాలు ఎలా బదులిస్తాయో చూడాల్సి ఉంది.

చంద్రబాబు 'వెన్నుపోటు' పాలనకు రెండేళ్లు

● పశ్చిమలో వైకాపా భారీ నిరసన ప్రదర్శన ● వెన్నుపోటుకు చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్: వెలంపల్లి ● సూపర్ సిక్స్ హామీలు ఏమాయె?: నినాదాల హోరుతో మార్మోగిన విజయవాడ వీధులు ● కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత.. ● స్వచ్ఛందంగా రోడ్లపైకి వేలాది మంది ప్రజలు వెలంపల్లి ● నెహ్రూ బొమ్మ సెంటర్ టు ఐరన్ సెంటర్: వైకాపా శ్రేణుల నిరసన వెల్లువ!

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు,ఎన్నికల హామీల ఉల్లంఘనకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. "వెన్నుపోటుకు రెండేళ్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది వైకాపా నాయకులు,కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు.?ఈ నిరసన ప్రదర్శన నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద అత్యంత భారీ జనసందోహం మధ్య ప్రారంభమైంది.అక్కడి నుండి కోమల విలాస్,రమణయ్య కూలింగ్ షాప్,సౌమరంగచౌక్ మీదుగా సాగుతూ ఐరన్ సెంటర్ వద్ద ముగిసింది.ప్రదర్శన పొడవునా కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను తక్షణమే అమలు చేయాలంటూ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.?ఈ నిరసన ప్రదర్శనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య వ్యాఖ్యలు

అందరినీ ముంచిన పాలన: ఈ రెండేళ్ల కూటమి పాలనలో పసిపిల్లల దగ్గర నుంచి ముసలివాళ్ళ వరకు,రైతులు, ఉద్యోగస్తులు వ్యాపారస్తులు,కార్మికులు ఇలా ఏ ఒక్కరినీ వదలకుండా ప్రతి ఒక్కరినీ చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు.ఈ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి చంద్రబాబు నాయుడే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు.

మహిళలకు తీవ్ర అన్యాయం 'నారీ శక్తి','స్త్రీ శక్తి' అంటూ ఊదరగొట్టి,18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపు ఉన్న ప్రతి మహిళకు నెలకు

?1500 (ఏడాదికి ?15,000) ఇస్తామని చెప్పి నేటికీ మహిళలను ఘోరంగా మోసం చేశారనిఆగ్రహం వ్యక్తం చేశారు.

యువత,క్రీడ వర్గాలకు మొండిచేయి: చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు.అలాగే 50 ఏళ్ల దాటిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ మహిళలందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా గాలికొదిలేశారని దుయ్యబట్టారు

.ప్రజల్లో వెల్లువెత్తిన వ్యతిరేకత తాము ఉదయం 8 గంటలకే పిలుపునిస్తే,వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి రావడం చూస్తుంటేనే ఈ రెండేళ్ల చంద్రబాబు పాలనపై ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో స్పష్టమవుతోందని వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం తన మోసపూరిత వైఖరిని వీడి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాపక్షాన పోరాటాన్ని కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రుహుల్లా మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పుణ్యశీల,రేపాల శ్రీనివాసరావు, కుప్పం ప్రసాద్,గుబ్బా చంద్రశేఖర్,కర్నాటి రాంబాబు,మండేపూడి చటర్జీ, మనోజ్ కొఠారి,బంక విజయ,గురుమాహంతు మహేష్,తుపాకుల గురుమూర్తి,వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు మాజీ డైరెక్టర్లు,మాజీ కార్పొరేటర్లు,పార్టీ రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం ఫ్లైడే డ్రై డే పాటించాలి

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ అన్నారు. శుక్రవారం ఉదయం ప్రకాశ్‌నగర్, పాయకాపురం పరిసర ప్రాంతాలలో లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ నాయక్ మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు

తీసుకుంటున్నామని అన్నారు.మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు.ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సుబ యూనిట్ ఆఫీసర్ రామచంద్రా రెడ్డి, యూ. పి . హెచ్ .సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాజా, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రత్యేక సారాంశ సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో పాల్గొనే అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని ఈఆర్‌వో మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియపై శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అధికారులకు మార్గనిర్దేశం చేసి, బి ఎల్ వోలు మరియు బిఎల్ ఏలకు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని వివిధ దశలు, ఇంటింటి సర్వే నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ, డిజిటైజేషన్ విధానాలు, షెడ్యూల్ తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నెల 14వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు కొనసాగనున్నాయని, జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేపడతారని తెలిపారు. జూలై 21న

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జరగనుందని పేర్కొన్నారు. వాటి పరిశీలన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.అర్హులైన ప్రతి పౌరుడు ఓటర్ల జాబితాలో చోటు పొందేలా చూడటంతో పాటు, మృతులు, అనర్హులు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి పేర్లను తొలగించడం ద్వారా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి ఇంటిని సందర్శించి ఫారాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల సహకారంతో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌వోలు కె. సంజయ్ రత్న కుమార్, కె. ప్రభుదాస్, పి సత్యకుమారి, రాంబాబు,, సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ శేషం సురేష్, బీఎల్‌వోలు, బీఎల్‌వో

ఏలూరు కాలువలో తేలియాడే వ్యర్థాల తొలగింపు

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఏలూరు కాలువలో పేరుకుపోయిన తేలియాడే వ్యర్థాలను శుక్రవారం ఉదయం సిబ్బంది సహకారంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ తొలగించారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ నగరంలోని కాలువల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా బుడమేరు , రైవస్ , ఏలూరు, బందరు కాలువల్లో గుర్రపుడెక్కలు, తేలియాడే వ్యర్థాలు లాంగ్ ఆర్మ్ యంత్రాల సహాయంతో తొలగిస్తున్నామని చెప్పారు.అలాగే నగరవ్యాప్తంగా డీ-సిల్టింగ్ పనులను విస్తృతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో వర్షపు నీరు నిల్వ కాకుండా, ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా ప్రవహించేలా డీ-సిల్టింగ్ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ....

పెనుగంచిప్రోలు, జూన్ 12(వార్తా ప్రభ) ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు చక్కగా చదువుకోవాలని ఎంఈఓ డి రవీందర్, హెచ్ఎం నక్కా బాబురావు అన్నారు. నందిగామ డివిజన్లోనే ఎక్కువ అడ్మిషన్లు సాధించినందుకు స్వామి పుల్లయ్య మెమోరియల్ పాఠశాల ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు నోట్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మక్కా సత్యనారాయణ వేగినేటి వెంకటరమణ ,బండి రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, వాణి, స్వాతి శిల్ప ,శ్రీదేవి, త్రివేణి, ప్రమీల, ఉష, భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేత

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ రామరాజ్య నగర్ జిఎన్ఆర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాలకు హాజరైనటువంటి విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేశారు . అన్ని తరగతుల విద్యార్థులకు, అన్ని రకాల పుస్తకాలను అందించడం జరిగిందని మరియు విద్యార్థులందరూ వీటిని సద్వినియోగం చేసుకొని, చక్కగా

ఉపయోగించుకుంటూ సంవత్సరం అంతా ఈ జ్ఞానాన్ని పొందాలని ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ పాఠ్యపుస్తకాలు తెలుగు మరియు ఇంగ్లీషులో ముద్రించి ఉన్న కారణంగా విద్యార్థులు ఇంగ్లీషులో అర్థం కానప్పుడు తెలుగు లో అంశాన్ని చదువుకొని మరింత తేలిగ్గా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ ,మనోజ్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

14న ఎస్ .హెచ్.ఓ.లోఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం

గుంటూరు టౌన్ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థసంయుక్తంగా ప్రతినెల రెండో ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 14 వ తేదీ ఆదివారం " ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ .హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో ఎముకలు, కీళ్ల వ్యాధుల వైద్య, శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ పి. సీతారాంప్రసాద్ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు నడుం నొప్పి ,వెన్ను నొప్పి , మెడ నొప్పి , మోకాళ్ళ నొప్పులు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు, ఆస్టియో పోరోసిస్, విటమిన్ డి లోపాలు,రక్తంలో యూరిక్ యాసిడ్ అసమానతలు,గౌట్ ,ఎముకలు కీళ్ల సంబంధ వ్యాధులు , చికిత్స విధానాలు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

అన్నదాత సుఖీభవ. .కొనియాడుతున్న అన్నార్తులు

కళ్ళే లలిత వీధిలో 55నెలలు నుండి ప్రతి నెల అన్నసమారాధన.

విజయవాడ పశ్చిమ జూన్12.(వార్తా ప్రభ ప్రతినిధి)పేద ప్రజలకు, అన్నార్తులకు ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్వర్గీయ కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.స్థానిక సింగ్ నగర్ కళ్ళే లలిత వీధిలో గత 55నెలలు నుండి ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగానే శుక్రవారం పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు,అన్నార్తులకు అన్నదానం నిర్వహించారు.సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ట్రస్ట్ డైరెక్టర్ల సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 55నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతామహాలక్ష్మి ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ఓటమి ఖాయం

వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో వైసిపి నాయకులు బాషి

విజయవాడ పశ్చిమ, జూన్ 12: (వార్తా ప్రభ ప్రతినిధి) ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దారుణంగా పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వం ఓటమి ఖాయమని వైసిపి 54వ డివిజన్ నాయకులు షేక్ హసన్ భాషా (బాషి) అన్నారు. శుక్రవారం వైసీపీ విజయవాడ పశ్చిమ కన్వీనర్, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో పాల్గొనేందుకు భాషి నాయకత్వంలో 54 డివిజన్ నుండి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బాషి మాట్లాడుతూ చంద్రబాబు అలవికాని హామీలను ఇచ్చి మోసంతో గద్దెనెక్కారని, సూపర్ సిక్స్ ని గాలికి వదిలేసారని ఘాటుగా విమర్శించారు. ప్రజలను వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటేనని విమర్శించారు. మాజీ సీఎం జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగాయని చెప్పారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం అభివృద్ధిని సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి తరిమి కొట్టడం ఖాయమని అన్నారు. రానున్నది జగనన్న ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రి గౌరీ, అన్సారి బేగ్, ఎండి సల్మా సుల్తానా, వెంకటరెడ్డి, ఫారుక్,ఇమాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మంచితనం భూషణం

మంచితనం
ఆభరణము
మనిషికున్న
గొప్పవరము
కల్గియుంటే గౌరవము
దైవానికి బహు ఇష్టము
చెడుతనమే నాశనము
హరిస్తుంది జీవితము
మంచి
పేరు పోగొట్టును
మనిషి పరువు అది తీయును
మంచి అయితే శూన్యము
ఎంచి చూడ కడు వ్యర్థము
పంచిపెట్టు పుడమిలో
పెంచు ఖ్యాతి బ్రతుకులో
మంచితనం కోరుకో
పంచడమే నేర్చుకో
సముద్రంలా తరగనిది
పరికించ తిరుగు లేనిది

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

సీఎం చంద్రబాబు పాలనకు రెండేళ్ల సందర్భంగా టీడీపీ వినూత్న కార్యక్రమాలు..

● తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో వేడుకలు ● వన్ టౌన్ చైనా వాల్ నుంచి దుర్గ గుడి వరకు ర్యాలీ..
● దుర్గగుడి ఘాట్ రోడ్డులోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బుద్దా వెంకన్న..

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)బుద్దా వెంకన్న... టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూనరేంద్ర మోదీ , పవన్ కళ్యాణ్ , చంద్రబాబు నాయుడు .. ఆధ్వర్యంలో కూటమి పాలనకు రెండు సంవత్సరాలు పూర్తిమా మహిళలు, తెలుగింటి ఆడపడుచులు... అమ్మవారికి సారె సమర్పించారు.చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని,ఈ రాష్ట్రాన్ని పరిపాలించేలా మరింత శక్తిని ఇవ్వమని, దుర్గమ్మను కోరుకున్నామని బుద్దా వెంకన్న తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు గాని, దోచుకున్న విధానం అందరూ చూశారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో విసిగిపోయిన ప్రజలు చిత్తుగా ఓడించారు.వైసిపి మళ్లీవస్తే ఈ రాష్ట్రానికి మనుగడ ఉండదు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉంటే ఈ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని బుద్దా వెంకన్న అన్నారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో కూటమికి 164 సీట్లు ప్రజలు ఇచ్చారు. వైసీపీ నాయకులుఅమరావతి మునిగిపోతుందని, విజయవాడ మునిగిపోయిందని అబద్దాలు ప్రచారం చేశారు.విజయవాడలో వరదలొస్తే చంద్రబాబు నాయుడు ఏమన్నా తెప్పిస్తారా వరదలు? ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు ఆపడం ఎవరి సాధ్యం కాదు. దైవలీలని ఎవరన్నా అడ్డుకోగలరా? జగన్ ఎదురెల్లి అడ్డుపడతారా అంటూ బుద్దా ప్రశ్నించారు.నిన్న మొన్న రెండు గంటలు వర్షం పడితే హైదరాబాద్ లాంటి నగరం మొత్తం మునిగిపోయింది. ఏ రోడ్డు చూసినా సరే నీళ్లు ఉన్నాయి. మరి అలాంటి హైదరాబాద్ ఇవాళ భారతదేశంలోనే నెంబర్ వన్ సిటీ. అమరావతిలో ఎక్కడన్నా ఒక నీళ్ళు... ఒక కుంటలో నీళ్లు అయితే దాన్ని డ్రోన్ కెమెరాలతో తీసి అమరావతి మునిగిపోయింది అంటారు.అభివృద్ధికి అడ్డుపడటానికి మాత్రమే జగన్ మోహన్ రెడ్డి తాపత్రయం తప్ప,అభివృద్ధిని నడిపించే నాయకుడికి తోడ్పడదాం అనేది ఎక్కడా లేదు.చంద్రబాబు నాయుడు అనే వ్యక్తి 76 ఏళ్ళ వయసులో కూడా రోజుకి 20 గంటలు పని చేసి ఈ రాష్ట్రం కోసం తపన పడుతున్నారు.ఈ రాష్ట్ర ప్రజల కోసం, ఈ రాష్ట్ర బాగు కోసం పని చేసే వ్యక్తి. ఆయన భారతదేశంలో రాజకీయాల్లో సూపర్ స్టార్.ఈ వయసులో కూడా ఆయన ముఖ్యమంత్రిగా ఉత్సాహంగా పని చేస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డి మాటలు వినే పరిస్థితిలో జనం లేరు.మీరు మాటలు కట్టిపెట్టి మీకు ఇచ్చిన 11 సీట్లు ఏవైతే ఉన్నాయో, ఆ 11 సీట్లతో అసెంబ్లీలోకి వెళ్లి మీరే దానిమీద మాట్లాడండి. ఎక్కడైనా ఏదైనా జరిగితే దానిమీద మాట్లాడండి, గొంతు ఎత్తండి. మాకు 23 సీట్లు వచ్చినప్పుడు మేము వెళ్ళాంగా మా పార్టీలో నుంచి ముగ్గురు నలుగురు పోయినా సరే మిగతావాళ్ళతో వెళ్లి మాట్లాడారు.చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని అవమానించినప్పుడే... 'మళ్ళీ ముఖ్యమంత్రిగానే నేను వస్తాను' అని చెప్పారు.అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు అసెంబ్లీ లోకి అడుగు పెట్టారన్నారు.జగన్ ను ఎక్కడా అవమానం జరగలేదు, అసెంబ్లీకి వెళ్తే అందరూ నిన్ను గౌరవించారే, నిన్ను వ్యక్తిగతంగా ఎవరూ మాట్లాడలేదుగా! ఎందుకు మీరు అసెంబ్లీలోకి వెళ్లట్లా అంటూ బుద్దా ప్రశ్నించారు.ప్రజా సమస్యల మీద మీ నియోజకవర్గాల గురించి కూడా ఎత్తట్లేదు మీ అధికారం ఉన్నప్పుడు కూడా మీ నియోజకవర్గంలో చేసింది శూన్యంమీ నియోజకవర్గ ప్రజలే నిన్ను చీదరించుకుంటున్నారు.భారతదేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు అనే వ్యక్తి ఒక సూపర్ స్టార్.ఆయన నిండు నూరేళ్లు జీవించి ఉండటమే కాకుండా, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించగల శక్తి ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నామని బుద్దా వెంకన్న తెలిపారు.

ప్రత్యేక ఓటరు జాబితా కు బి ఎల్ ఓ లకు సహకరించండి-.ఆర్డీవో సాంబశివరావు

మచిలీపట్నం జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంపై మచిలీపట్నం ఆర్డీవో సాంబశివరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన పత్రాలను సేకరిస్తారని చెప్పారు. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు, అనంతరం జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు. వాటి పరిశీలన అనంతరం సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను ధృవీకరించుకోవాలని ఆర్డీవో సూచించారు. ప్రజలు బి ఎల్ ఓ లకు పూర్తిస్థాయిలో సహకరించి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని ఆర్డీవో సాంబశివరావు పిలుపునిచ్చారు.

శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి ముమ్మర ఏర్పాట్లు..

గుడ్లవల్లేరు: జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిషాకాలతో పాటు బేడీ ఆంజనేయ స్వామివారి వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో మండు వేసవిలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందిళ్లతో పాటు మంచినీరు, అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.. మచిలీపట్నంలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ

మచిలీపట్నం జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని మచిలీపట్నం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పేర్ని కిట్టు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ టాకీస్ సెంటర్ నుంచి జిల్లా కోర్టు సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.ర్యాలీ ప్రారంభానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పేర్ని కిట్టు, అనంతరం నల్ల బెలూన్లు ఎగురవేసి కూటమి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ, బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరిట దోచుకోవడం తప్ప రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. మెగా డీఎస్సీ పేరుతో ఉద్యోగాల విక్రయానికి పాల్పడిందని ఆరోపించిన ఆయన, రెండు సంవత్సరాల పాలనలో పెన్షన్ల మంజూరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, వికలాంగుల పెన్షన్ల పంపిణీ వంటి హామీలు అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి వేధించడం తప్ప కూటమి ప్రభుత్వం సాధించినది ఏమీ లేదని ఆరోపించిన పేర్ని కిట్టు, ప్రభుత్వ బెదిరింపులకు పార్టీ శ్రేణులు భయపడబోవని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రజల మద్దతుతో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, పార్టీ అధ్యక్షుడు వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ను ముఖ్యమంత్రిగా నిలబెట్టేందుకు కార్యకర్తలు చివరి రక్తపు బొట్టు వరకు శ్రమిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత

విజయవాడ పశ్చిమ జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను శుక్రవారం ఎన్డీఏ కార్యాలయంలో 45 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొమ్ము గోవిందు అందజేశారు.45 వ, డివిజన్ ,సితార సెంటర్ కు చెందిన సంగం వరలక్ష్మీ (54) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది .మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 22 వేల విలువైన ఎల్ ఓ సీ ను బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు..

నిర్మాణం పూర్తికాని కాలువ పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని విజ్ఞప్తి

జగ్గయ్యపేట, జూన్ 12 (వార్తప్రభ) పట్టణంలోని ఎన్ఎస్పి కాలనీ ఎదురుగా 1వ వార్డు, సిధార్థ నగర్ 1వ వీధి, బొజ్జ డెంటల్ కి వెళ్లే మార్గంలో భూపతి ఆపార్ట్మెంట్ ప్రక్కన ప్రజల సౌకర్యార్థం చేపట్టిన కాలువ నిర్మాణ పనులు ప్రస్తుతం అసంపూర్తిగా నిలిచిపోయాయి. కాలువ తవ్వకాల మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. దీంతో కాలువ నిర్మాణం ఆలస్యమవుతూ, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, కాలువ నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని సురక్షితంగా తొలగించి లేదా ప్రత్యామ్నాయ ప్రదేశానికి మార్చి, నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగేందుకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. కాలువ నిర్మాణం పూర్తయితే మురుగునీరు మరియు వర్షపు నీటి పారుదల మెరుగుపడి, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకొని పనులు వేగవంతం చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న ఉచిత విద్యపై ప్రజలకు అవగాహన కల్పించండి : కలెక్టర్

ఏలూరు, జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) రూపాయి ఖర్చులేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యపై ప్రజలకు తెలియజేసి ప్రవేశాలు మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా స్థానిక 23వ డివిజన్ లోని నగరపాలక సంస్థ ప్రైమరీ స్కూల్ ను శుక్రవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల నుండి నగరపాలక సంస్థ ప్రైమరీ స్కూల్ లో ప్రవేశం పొందిన 8 మంది విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించి, పుస్తకాలు, విద్యా కిట్లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచేందుకు ఖాళీగా ఉపాధ్యాయుల పోస్టులను ఇటీవల డీఎస్సీ ద్వారా భర్తీ చేశారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, పాఠ్య, నోట్ పుస్తకాలూ, బ్యాగ్ , షూ, యూనిఫామ్ లు ఉచితంగా విద్యార్థులకు అందిస్తున్నారని, మధ్యాహ్న భోజన పథకం ద్వారా సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ప్రవేశాలు జరగడం మంచి శుభపరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు ముఖ్యంగా పేద కుటుంబాల వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు మరింత పెరిగేలా విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలకు ఎటువంటి కొరతా లేకుండా చూడాలన్నారు. రక్షిత త్రాగునీరు ఉండేలా చూడాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రోత్సహించాలని కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పీడీ శారద, ఏలూరు తహసీల్దార్ గాయత్రీదేవి, పురపాలక శాఖ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

విద్యార్థినులకు నగదు బహుమతులు, మెమెంటోలు అందజేత

పెనుగంచిప్రోలు, జూన్ 12(వార్త ప్రభ) ఉపాధ్యాయులు పోటీ తత్వంతో పని చేయడంతో పాటు ప్రతిభ కనబరిచిన పిల్లలకు నగదు బహుమతులు ఈయడం విశేషమని పెనుగంచిప్రోలు ఎంఈఓ డి.రవీందర్ , హెచ్ ఎం నక్కా బాబురావు అన్నారు. శుక్రవారం నాడు పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా శ్రీ స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయుడు ముక్కా సత్యనారాయణ పాఠశాల ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు చాకిరి మనీష, కొలకాని మేఘనలకు తన తల్లి ముక్కా భాగ్యమ్మ తరపున 5,116 రూపాయలు, 3,116 రూపాయలు మరియు మెమెంటోలను విద్యాదాత స్వామి గోపాలరావు, వార్డు సభ్యులు ఆజాద్ చేతుల మీదుగా అందించారు. 500 మార్కులు దాటిన మరో ఇద్దరు పిల్లలు నాగుల్ మీరాబి, జంగం మహాలక్ష్మిలకు 1,516 రూపాయలు నగదు బహుమతి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా దాతలు భాగ్యమ్మ, సత్యనారాయణలను యంఇఓ అభినందించారు. పాఠశాల విద్యార్థులు అందరికీ స్వామి గోపాలరావు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేగినేటి వెంకట రమణ, బండి రాఘవరావు, గంటా వెంకటేశ్వరరావు, నల్లూరి పద్మ, స్వర్ణలత, భారతి, వాణి, ప్రమీల, త్రివేణి , స్వాతిశిల్ప, శ్రీదేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థలు

ప్రేక్షక పాత్రలో రవాణా,విద్యాశాఖ అధికారులు
తక్షణ చర్యలు తీసుకోవాలని బీఎస్పీ డిమాండ్

అమలాపురం, జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురంలో ప్రైవేట్ విద్యాసంస్థల నిర్లక్ష్యం రోజురోజుకు పెరుగుతోందని, వాటిపై చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ, రవాణా శాఖ అధికారులు మామూళ్ల మత్తులో విధులను విస్మరిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పొలమూరి మోహన్ బాబు తీవ్రంగా విమర్శించారు.పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజునే శ్రీ చైతన్య విద్యాసంస్థకు చెందిన ఒక స్కూల్ బస్సు అత్యవసర ద్వారం (ఎమర్జెన్సీ డోర్) ఊడిపోవడంతో పాటు బస్సు రోడ్డుమధ్యలో నిలిచిపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతను పూర్తిగా విస్మరించి నడుపుతున్న ఇలాంటి బస్సులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు అన్ని స్కూల్, కాలేజీ బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాల్సిన రవాణా శాఖ అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించకపోవడం వల్ల చిన్నారుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై జిల్లా కలెక్టరు తక్షణం స్పందించి జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

నిత్యాన్నదాన పథకమునకు రూ.1,11,116/- విరాళం

జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ) మండలోని తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న స్వయంభు శ్రీ వల్మీకోద్భవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగుచున్న నిత్యాన్నదాన పథకమునకు జగ్గయ్యపేట పట్టణ వాస్తవ్యులు చిన్నం అనంత కిరణ్ కుమార్ ఉమాశ్రీ దంపతుల కుమార్తె చిన్నం శ్రీ లక్ష్మీ వెంకట నాగ దిశణ దేవి, కుమారుడు చిన్నం వేంకట నాగ జ్యోతిరాదిత్య శ్రీ దత్త రూ.1,11,116/- రూపాయలు విరాళముగా అందజేసియున్నారు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా సిబ్బంది శ్రీ స్వామి వారి చిత్రపటం, ప్రసాదములు అందజేయుట జరిగినది అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గుమ్మా వెంకటేష్, సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి సి.హెచ్. రంగారావు తెలియజేసారు.

కృత్తివెన్ను జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి) కృత్తివెన్ను మండలంలో ఎంతో మహిమాన్వితశ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మించిన నాటి నుంచి దినదిన ప్రవర్ధమానమవుతూ భక్తులకు కోరిన కోరికలను తీర్చే కొంగు బంగారమై విరాజిల్లుతుంది. అన్నదాన ప్రభువుగా కొలువైయున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్23 నుండి జనవరి8వ తేదీ వరకు ఈ దేవాలయంలో సర్వ దీక్షాపరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ దేవాలయం అభివృద్ధి భక్తుల సహాయ సహకారాలతో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అభివృద్ధి పరుస్తున్నారు.ఈ సందర్భంగా మునిపెడ గ్రామానికి చెందిన జనసేన నాయకులు గంటా రాంబాబు శశికళ దంపతుల కుమార్తె చి " దేవి అభిజ్ఞ పుట్టినరోజు సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానములో వాష్ రూమ్ నిర్మాణం కొరకు 41116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గంటా రాంబాబు దంపతులను ఆలయ చైర్మన్ కూనసాని నాగబాబు, ఆలయ ధర్మకర్త తాడేపల్లి సర్వేశ్వరరావు వారిని ఘనంగా దృశ్యాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి భక్తులు ఇతోది కంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం అభివృద్ధికి 40,116/- విరాళం ఇచ్చిన గంట రాంబాబు....

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

ఆప్టా జిల్లా అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్

అమలాపురం, జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రాథమిక ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. అమలాపురం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గౌరవ జాయింట్ కలెక్టర్ నిధియా దేవి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా శాఖ తరపున పలు కీలక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కు సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఉపాధ్యాయులు అనేక పరిపాలనా, ఆర్థిక, సేవా సంబంధిత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ..... ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం అమలు చేస్తున్న ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (జుూూ) ప్రస్తుతం ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, చికిత్స కోసం ఉద్యోగులు స్వంతంగా భారీ మొత్తాలు ఖర్చు చేయాల్సి వస్తోందని తెలిపారు. అంతేకాకుండా మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ అంశాలపై కూడా ఆయన గళం విప్పారు. జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వేర్వేరు విధానాలు అమలవుతున్నందున అనేక అసమానతలు నెలకొంటున్నాయని చెప్పారు. కామన్ సర్వీస్ రూల్స్‌ను తక్షణమే అమలు చేసి "ఒకే సర్వీస్ -- ఒకే కేడర్" విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.పెన్షన్ విధానంపై మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను మెగా డీఎస్సీ ద్వారా అత్యవసరంగా భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2010 సంవత్సరం మరియు అంతకుముందు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అప్పటి నియామక నిబంధనల ప్రకారం ఉద్యోగాల్లో చేరిన ఉపాధ్యాయులకు టెట్‌ను తప్పనిసరి చేయడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల సమస్యలు కేవలం ఉద్యోగుల సంక్షేమానికి మాత్రమే సంబంధించినవి కావని, వాటి పరిష్కారం విద్యా వ్యవస్థ బలోపేతానికి కూడా ఎంతో అవసరమని షబ్బీర్ హుస్సేన్ పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొని పలు సమస్యలపై చర్చించారు.

వెల్దండలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కసిరెడ్డి సమీక్ష.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

ఎల్బీనగర్/ వార్తప్రభ(జూన్12):వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాల అమలు మరియు పెండింగ్ పనులపై సమగ్రంగా చర్చించారు.కార్యక్రమంలో సర్పంచులు తమ గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి అధికారుల సమన్వయంతో త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి సూచించారు. ఇందులో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

పేదల వెన్నంటే మెయిల్ క్రిష్ణారెడ్డి...

గుడ్లవల్లేరు: జూన్ 12 :(వార్తా ప్రభ ప్రతినిధి)మండలంలోని పేద కుటుంబాల వారు సొంతంగా ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారి వెన్నంటే తామున్నామంటూ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఉంటున్నారని ఆ సంస్థ ప్రతినిధులు బి.చింతయ్య, పి.రఘురామ్ పేర్కొన్నారు. ఆయా పేద కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకొనేందుకు పీ4(పబ్లిక్--ప్రై వేట్--పీపుల్--పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా ఆ బంగారు కుటుంబాలకు వివిధ రకాల వ్యాపారాలు, చేతి వత్తులు, పశువులు, కోళ్ల పెంపకాల వంటి యూనిట్లకు క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆర్థిక సాయం అందించి ఆ బంగారు కుటుంబాలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు చేయూతను అందిస్తున్నారని చెప్పారు. పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా మార్గదర్శి మెయిల్ కంపెనీ సహకారంతో మరియు ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండల పరిధిలోని డోకిపర్రు గ్రామానికి చెందిన జుజ్జువరపు రాజారావుకు రూ.70వేల విలువైన పాడి గేదెల యూనిట్‌ను జీవనోపాధి సహాయంగా అందజేశారు. అలాగే గడ్డం రమణకు రూ.42,300 విలువగల ఆరు గొర్రె పిల్లలను జీవనోపాధి సహాయంగా అందించారు. ఈ సందర్భంగా బంగారు మిత్ర గంగాభవాని, టీఓటీ జయశ్రీ, నవీన్ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జీవనోపాధి సహాయం ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి, స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడి వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ జీవనోపాధి అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మెయిల్ క్రిష్ణారెడ్డి అందించిన ఈ సహాయం వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించడమే కాకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లబ్ధిదారుల కుటుంబాలకు ఆనందకరమైన ఘట్టంగా నిలిచింది.

ఖమ్మం ఘటనపై తీవ్ర ఆగ్రహం.. బాధిత బాలిక కుటుంబానికి ప్రభుత్వం,తెలంగాణ రజక రిజర్వేషన్ అండ

నిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించిన మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ సత్యం, ఎమ్మెల్యే కునమనేని,టీ ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడుసర్దార్ గోపి రజక.

జవహర్ నగర్, జూన్ 12:(వార్తా ప్రభ)ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటనను సభ్య సమాజం తీవ్రంగా ఖండించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టీ ఆర్ ఆర్ ఎస్) రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని నిమ్స్ (నిమ్స్) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను, ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం (12-6-2026) పలువురు ప్రముఖులు, సంఘాల నాయకులు పరామర్శించారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి సీతక్క బాధిత రజక మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క భరోసా ఇచ్చారు. ఆమె బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు కూడా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. బాధితులకు అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి, బాలికకు అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి: సర్దార్ గోపి రజక టీ ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక తన బృందంతో కలిసి నిమ్స్ ఆస్పత్రిలో బాధితురాలిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి దారుణాలు సమాజం తలదించుకునేలా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. టీ ఆర్ ఆర్ ఎస్ ప్రధాన డిమాండ్లు: కేసు విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి. నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి. భారీ ఆర్థిక సాయం: ప్రభుత్వం బాధిత కుటుంబానికి తక్షణమే భారీ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి.బాధిత బాలికకు, ఆమె కుటుంబానికి ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించాలి.బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా తమ పోరాటం కొనసాగుతుందని గోపి రజక స్పష్టం చేశారు. ఈ పరామర్శించిన వారిలో టీ ఆర్ ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబా రాజ్ కుమార్,అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి బేగంపేట నర్సిములు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కూటమి పాలనకు రెండేళ్లు.. ప్రజలకు దక్కిందేమిటి?

● జోరు వానను సైతం లెక్కచేయని నాయకులు కార్యకర్తలు ● వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన భారీ ర్యాలీ ● ఆత్మకూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 12 (వార్తాప్రభ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయి.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు బాండ్ పేపర్లు గ్యారంటీలు గుర్తున్నాయా? రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రజల జీవితాలను మార్చేస్తామని చెప్పారు.కానీ నేడు ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులు ఏమిటో ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన సమయం వచ్చిందని ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసి కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడించిందని మాజీ శాసనసభ్యులు వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత మున్సిపల్ బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం విక్రమ్ రెడ్డి మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పారు.ప్రజలపై భారాలు తగ్గాయా? ఇంధన ధరల విషయంలో ఇచ్చిన హామీలు నెరవేరాయా? రైతులకు గిట్టుబాటు ధరలు అందుతున్నాయా? నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వచ్చాయా? అనే ప్రశ్నలకు సమాధానం ప్రజలే చెప్పాలన్నారు. మహిళల సాధికారత గురించి గొప్పగా చెప్పారు.రైతుల సంక్షేమం గురించి మాట్లాడారు.యువత భవిష్యత్తు గురించి హామీలు ఇచ్చారు.కానీ రెండేళ్ల తర్వాత ప్రజలు ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపిస్తున్నాయా లేదా అనేది గ్రామ గ్రామాల్లో చర్చ జరుగుతోందని రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజల హక్కుల కోసం ప్రశ్నించే గొంతుకలు అవసరమని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రకృతి ప్రసాదించిన ఆస్తిని తమ ఆస్తిగా భావించి దోచుకుంటున్నారని ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలన్నారు.కూటమి పాలనలో రెండేళ్లలో హైలెవల్ కెనాల్ పనులు ఒక్క శాతం కూడా ముందుకు సాగలేదన్నారు. సోమశిల ఆఫ్రాన్ పనులు ప్రారంభించలేదని ప్రజలకు ఉపయోగపడే కీలకమైన ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు.అయితే తమ అక్రమార్జన కోసం 15లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను మాయం చేశారని 10 లక్షల మెట్రిక్ టన్నుల మట్టి మాయమైందని అందులో కొంత భాగం మన ముస్సిపాలిటిలోనే ప్రత్యక్షమైందని అక్కడే ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు భూమిపూజలు జరిగాయని ప్రజలు అనుకుంటున్నారని ఇలా దోచుకుంటూ దాచుకుంటున్న వారు రానున్న రోజుల్లో ప్రజలకు ఏం సమాధానం చెబుతారన్నారు. ఛోటా నాయకులు సైతం అక్రమాలకు అన్యాయాలకు పాల్పడుతూ ప్రజల సొత్తును దోచుకుంటున్నారని తొలగించిన పాత ఎంపీడీఓ కార్యాలయ టేకు సైతం మాయమైందని ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని రెండేళ్ల పాలనలోనే ఇంతటి ఘనకీర్తిని మూటకట్టుకుంటూ ప్రజల సొత్తును దోచుకుంటున్న నాయకులను వైఎస్సార్సీపీ ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు.పట్టణంలో జోరువర్షంలో సైతం వైఎస్సార్సీపీ నిరసన ర్యాలీ భారీ స్థాయిలో నిర్వహించారు.

సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో విఫలం

నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ) కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కోదాడ రోడ్ లోని వైయస్సార్ విగ్రహం, బస్టాండ్ సెంటర్, నెహ్రూ చౌక్, కన్యాకుమారి పాన్ షాప్, పొట్టి శ్రీరాములు విగ్రహం, సాయిబాబా గుడి, ఫైర్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు , జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలికలు ఆళ్ల చల్లారావు , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ మరియు వైసిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్లు గడిచినా వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, వృద్ధులు సహా అన్ని వర్గాల ప్రజలను అబద్ధపు హామీలతో మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.జగ్గయ్యపేటలో టి.టి.డి కళ్యాణ మండపం ప్రారంభమైతే సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునే అవకాశం లభిస్తుందని, అలాగే హైవే బస్టాండ్ వినియోగంలోకి వస్తే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. అయితే ఈ రెండు పనులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారంపై స్థానిక శాసనసభ్యుడుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే టి.టి.డి కళ్యాణ మండపం, హైవే బస్టాండ్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన మెగా డీఎస్సీ వాస్తవానికి నిరుద్యోగ యువతకు "దగా డీఎస్సీ"గా మారింది మెగా డీఎస్సీ పేరుతో ప్రచారం చేసుకుంటూ యువతను మభ్యపెట్టడం సరికాదని, రాష్ట్రంలోని అన్ని ఖాళీలను గుర్తించి వెంటనే పూర్తి స్థాయి డీఎస్సీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, యువత ఆవేదనకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రెండేళ్లుగా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. వైఎస్ఆర్ సీపీ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై వైఎస్ఆర్ సీపీ నిరంతరం పోరాడుతుందని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామాల నాయకులు , మహిళలు, కార్యకర్తలు, భారీ ఎత్తుగా పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

గిరిజన యువతికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం..

గిరిజన సమైక్య నాయకులు

పెనుగంచిప్రోలు, జూన్ 12(వార్త ప్రభ) గిరిజన యువతినీ అత్యాచారం హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని సిపిఐ గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి వై ఎల్ రామాంజనేయులు డిమాండ్ చేశారు, సిపిఐ రాజకీయ సైద్ధాంతిక శిక్షణ శిబిరాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లో జరుగుతున్న కార్యక్రమంలో గిరిజన నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన పాలకొండలో గిరిజన యువతి అత్యాచారానికి గురై హత్య గావించబడటం దురదృష్టకర సంఘటనగా ఆయన అభివర్ణించారు, గిరిజన యువతిని అత్యంత దారుణంగా కాళ్లు చేతులు కట్టివేసి హత్య చేసి పాలకొండ మండలం తుమరాడ వయా చింతాడ పరిధిలో చెరువులో పడి వేయటం అత్యంత హేయమైన దుర్ఘటనని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించి హత్య గావించబడిన గిరిజన యువతి కుటుంబానికి న్యాయం జరిగేలాగా ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 50 లక్షల రూపాయల పారితోషకం అందించి ఉషారాణి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య అధ్యక్షులు కారం రామయ్య, అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సీనియర్ నాయకులు పొట్టిగా సత్యనారాయణ, గిరిజన సమైక్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోరంగి మన్మధరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు నాయక్, పి ప్రసాద్,ఈ దేవుడు,పెట్ల పోతురాజు,కిమిడి సింహాచలం తదితరులు పాల్గొన్నారు...

ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం

జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ) ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట నారాయణ పబ్లిక్ స్కూల్ నందు అవగాహన కార్యక్రమానికి జగ్గయ్యపేట ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ప్రపంచ బాలల కార్మిక వ్యతిరేక దినోత్సవం. ప్రతి సంవత్సరం జూన్ 12న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. బాల కార్మికత్వం అనేది పిల్లల బాల్యాన్ని, విద్యను మరియు వారి భవిష్యత్తును దూరం చేసే సామాజిక సమస్యఅని.పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటూ, ఆడుకుంటూ, తమ ప్రతిభను పెంపొందించుకోవాల్సిన వయస్సులో పనులు చేయడం చాలా బాధాకరం. పేదరికం, అవగాహన లేకపోవడం మరియు కొన్ని సామాజిక పరిస్థితుల కారణంగా అనేక మంది పిల్లలు బాల కార్మికులుగా మారుతున్నారని అని జడ్జి మంచి సందేశాన్ని ఇచ్చారు. అలాగే జగ్గయ్యపేట బార్ ప్రెసిడెంట్ అన్నేపాక సుందర రావు గారు మాట్లాడుతూ ప్రతి బిడ్డకు విద్య, ఆరోగ్యం మరియు సురక్షితమైన బాల్యం హక్కుగా లభించాలి. బాల కార్మికత్వాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని.మనందరం బాల కార్మికత్వాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతి చిన్నారికి విద్య అందేలా కృషి చేద్దాం. పిల్లలను పనుల్లో కాకుండా పాఠశాలల్లో చూడాలని సంకల్పిద్దాంఅన్నారు.బాల కార్మికత్వానికి ముగింపు -- ప్రతి బిడ్డకు విద్య, సురక్షిత భవిష్యత్తు" అనే సందేశాన్ని అందరికీ చేరవేద్దాం అని సందేశాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జి హిమ బిందు , బార్ ప్రెసిడెంట్ అన్నేపాక సుందర రావు , వైస్ ప్రెసిడెంట్ మాధురి , జనరల్ సెక్రటరీ రావూరి లక్ష్మి నారాయణ , జాయింట్ సెక్రటరీ దాసరి వెంకట కృష్ణ , ట్రెజరర్ ప్రతిభ , లేడీ రిప్రెసెంటివ్ జ్యోతి , న్యాయవాదులు గురువులు రాజు , అంకమ్మ రాజు , స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

పద్మనాభుని చైతన్య ని సన్మానించిన రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు

జగ్గయ్యపేట జూన్ 12 (వార్తప్రభ)పద్మనాభ గోల్డ్ షాప్ ఓనర్ పద్మనాభుని చైతన్య ని షాప్ లో స్వయం శక్తి దివ్యాంగుల సంక్షేమ శాఖ మరియు దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు స్వయంగా షాప్ కి వెళ్లి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల అధ్యక్షులు వడ్డెపూడి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జరిగిన కృత్రిమ పాదాల పంపిణీ కార్యక్రమం జరగడానికి అన్ని రకాలుగా సహకరించిన పద్మనాభుని చైతన్య కి మరియు వారి తండ్రి కుటుంబరావు కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. అంతకుముందు దివ్యాంగుల వెరిఫికేషన్ కార్యక్రమానికి కూడా ఎంతగానో ఈ కుటుంబ సభ్యులు సహకరించారు. ఇలాగే మా దివ్యాంగులకు మీ సహాయ సహకారాలు అందించాలి అని మనవి చేశారు. ఈ సందర్భంగా చైతన్య గ మాట్లాడుతూ ఈ విధంగా దివ్యాంగులకు సహాయపడటం మా పూర్వ జన్మ సుకృతం అని ముందుగా ఈ కార్యక్రమం మా ద్వారా జరగడానికి అవకాశం కల్పించిన మన జగ్గయ్యపేట నియోజకవర్గం శాసన సభ్యులు తాతయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి కోటేశ్వరరావు రావు, బట్టు లక్ష్మయ్య (మల్కాపురం మెడికల్ షాప్), తెలుకుంట్ల రెబ్బమ్మ మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

కూటమిని నమ్మి ఓట్లు వేసిన ప్రజలను వెన్నుపోటు పొడిచారు

● రైతుల కంట కన్నీరు పెట్టించావు ● అక్కా చెల్లెమ్మలకు ఏ పండుగ లేకుండా చేశావు ● చంద్రబాబు, పవన్, బీజేపీ కలిసి వచ్చినా ఈసారి వార్ వన్ సైడే.... ● రాబోయేది వైసీపీ పార్టీనే...జగన్ సీఎం అవ్వడం తధ్యం ●నన్ను 83 రోజులు జైల్లో పెట్టారు...అయినా తగ్గేదేలే....! ● ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మీ ఇంటికొచ్చి దాడి చేస్తా... ● నీ పార్టీ గూండాలతో నా ఇంటి పై దాడి చేయించావ్ ● దాడులు, అరెస్ట్ లతో నన్ను భయపెట్టలేవ్ ●నీ ఇంటికి నా ఇల్లు ఎంత దూరమో..నా ఇంటికి నీ ఇల్లు కూడా అంతే దూరం ● విలువలు, విశ్వసనీయత కలిగిన పార్టీ వైయస్సార్సీపి ● -సీఎం చంద్రబాబు పై తనదైన శైలిలో ధ్వజమెత్తిన మాజీ మంత్రి జోగి రమేష్ ● వెన్నుపోటు వీరుడు-చంద్రబాబు నాయుడు అంటూ నిరసన నినాదాలతో మారుమ్రోగిన మైలవరం

● భారీ జనసందోహంతో మైలవరం టౌన్ లో నిరసన ర్యాలీ చేపట్టిన మాజీ మంత్రి జోగి

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు వెన్నుపోటు ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మాజీ సీఎం, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలలో మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో ఆ పార్టీ శ్రేణులతో శుక్రవారం భారీ నిసరన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,యువత,అభిమానులు ఎత్తున పాల్గొన్నారు. వెన్నుపోటు వీరుడు- చంద్రబాబు నాయుడు అంటూ నిరసన నినాదాలతో మైలవరం పట్టణం మారుమ్రోగింది. పట్టణంలోని లకిరెడ్డి కాంప్లెక్స్ ఎదుట ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జోగి రమేష్ తనదైన శైలిలో సీఎం చంద్రబాబు పై ధ్వజమెత్తారు.

మైలవరం,జూన్ 12 (వార్తాప్రభ) : కూటమిని నమ్మి ఓట్లు వేసిన ప్రజ లను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని మాజీ మంత్రి,మైలవరం నియోజకవర్గ సమన్వ యకర్త జోగి రమేష్ అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను మోసగించారని విమర్శిం చారు.నిరుద్యోగ భృతి ఏదిలేదు,కాపు నేస్తం లేదు,మహిళలకు చేయూత లేదు, నిరుద్యోగుల కు ఉద్యోగాలు లేవు,ఈబీసీ నేస్తం ఇవ్వలేదని ఆరోపించారు.మరోవైపు పండించిన పంటకు సరైన గిట్టుబాటు కల్పించకుండా రైతుల కంట కన్నీరు పెట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 1200 లుగా ఉన్న కాంప్లెక్స్ ఎరువులు నేడు రూ. 2200 లు చేశారని తెలిపారు.అలాగే అక్కా చెల్లెమ్మలకు ఏ పండుగ లేకుండా చేశారని, వ్యాపారాలు దివాలా తీస్తున్నాయనిపేర్కొన్నా రు.చంద్రబాబు, పవన్, బీజేపీ కలిసి వచ్చినా ఈసారి వార్ వన్ సైడే అన్నారు.రాబోయేది వైసీపీ పార్టీ అని జగన్ సీఎం అవ్వడం తధ్యమన్నారు.

నన్ను 83 రోజులు జైల్లో పెట్టారు: నన్ను 83 రోజులు జైల్లో పెట్టారు అయినా తగ్గేదేలే.ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే మీ ఇంటికొచ్చి దాడి చేస్తానని జోగి రమేష్ హెచ్చరించారు.నీ పార్టీ గూండాలతో నా ఇంటి పై దాడి చేయించావనీ,దాడులు,అరెస్ట్ లతో నన్ను భయపెట్టలేవ్,నీ ఇంటికి నా ఇల్లు ఎంత దూరమో..నా ఇంటికి నీ ఇల్లు కూడా అంతే దూరం అని జోగి రమేష్ చంద్రబాబు ను ఉద్దేశించి అన్నారు.ఎవరిది గొడ్డలి పార్టీ అని ప్రశ్నించారు.విలువలు, విశ్వసనీయత కలిగిన పార్టీ వైయస్సార్సీపి అని వెల్లడించారు.మూడు పార్టీలు, ముప్పై మంది నాయకులు కలిస్తే జగనన్ ను ఆపగలిగారు. ఒక్కడిగా వచ్చి జగన్ ను ఓడించే సత్తా మీకు ఉందా? అని ప్రశ్నించా రు.

స్థానిక ఎమ్మెల్యే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు : నందిగామలో దిక్కులేకపోతే మైలవరం తీసుకొచ్చి రాజకీయ భిక్ష పెడితే స్థానిక ఎమ్మెల్యే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని జోగి రమేష్ ఆరోపించారు.నేను మైలవరంలొనే పోటీ చేస్తా నా మీద పోటీ చెయ్ అని జోగి సవాలు విసిరారు.ఇసుక, మట్టి, బూడిద ఇలా మైలవరం సహజవనరులను కృష్ణ ప్రసాద్ మరియు అతని బావమరిది దోచుకుంటున్నారని జోగి రమేష్ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇకనైనా ఈ కృష్ణ ప్రసాద్ గురించి తెలుసుకోవాలన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులపైనే కేసులు పెట్టించి జైలుకు పంపిన ఘనుడు కృష్ణ ప్రసాద్ అని అన్నారు. ఈ ప్రభుత్వ దుర్మార్గమైన పాలనకు చరమగీతం పాడదామ ని,మన మైలవరాన్ని మనమే కాపాడుకుందాం. మీతో పాటు నేను ఉంటా, మీకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను, మైలవరం గడ్డపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి నిలబెడదామని పార్టీ శ్రేణులకు జోగి రమేష్ పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా జోగి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

బస్టాండ్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి..

గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) : గుడివాడ బస్టాండు 20 సంవత్స రాల నుండి అభివృద్ధికి నోచుకోకుండా ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు గత ప్రభుత్వం గ్యారేజీని ఎత్తు లేపి బస్సులకు రక్షణ కల్పించారు గుడివాడ బస్టాండు చిన్న వర్షానికి కూడా మునిగిపోతుంది వేల రూపాయలు ఖర్చుపెట్టి నీళ్లు బయటికి తోడుతున్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయ్యింది కానీ బస్టాండ్ ని అభివృద్ధి చేయడంలో నత్త నడకగా పనులు ప్రారంభించారు మొన్న కురిసిన వర్షానికి బస్టాండ్లో మోకాళ్ళ లోతు నీళ్లు ఉంటాం ప్రయాణికులు చాలా ఇబ్బంది పడ్డారు ఈరోజు కూడా బస్టాండ్లో నీళ్లు నిలువున్నాయి వాటిని తోలడానికి ప్రయత్నిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం బస్టాండు పనులను త్వరగా పూర్తి అయ్యేటట్లు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ కోరుతూ ఉంది అనేక సంవత్సరాలు నుంచి పడిన ఇబ్బందులను తొలగించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం గుడివాడ బస్టాండ్ కాంట్రాక్టర్లు పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, మండల కమిటీ సభ్యులు రేపానికొండ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) : బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు ప్రధానోపాధ్యా యులు టీవీ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా యు టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదు అని బాల్యాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని, మనదేశంలో 14 సంవత్సరాల లోపు పని చేసే పిల్లలను బాల కార్మికులుగా గుర్తిస్తామని ,బాల కార్మిక వ్యవస్థ అనేది పిల్లలకు విద్యను ,గౌరవాన్ని దూరం చేస్తుందని చిన్నారులను పాఠశాలకు వెళ్లకుండా అడ్డుకునే ఏ పని అయినా బాల కార్మిక వ్యవస్థ క్రిందికే వస్తుందని అన్నారు. పిల్లల బాల్యాన్ని సామర్థ్యాన్ని గౌరవాన్ని హరించి వారి శారీరిక మానసిక వికాసానికి హాని కలిగించే పనే బాల కార్మిక వ్యవస్థ అని పిల్లలను బాల కార్మిక వ్యవస్థ నుండి కాపాడే లక్ష్యంతో జూన్12వ తేదీన ఏటా "ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినంగా" నిర్వహిస్తారు అని సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం మురళీకృష్ణ ప్రభావతి త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను పూలతో స్వాగతించిన ఉపాధ్యాయులు - విద్యా కమిటీ సభ్యులు

కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు శుక్రవారం పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలతో అలంకరించి ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులకు పూలు అందించి స్వాగతం పలికారు. తదనంతరం విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకములు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు టీవీవీ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి ఎస్ కే డి వి ప్రసాద్ రావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ ఏసు పాదం మురళీకృష్ణ ప్రభ త్రివేణి రేఖ దుర్గా జ్యోతి మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ మాజీ ఎంపీ టీసీ సత్యనారాయణ, తల్లిదండ్రులు విద్యార్థులు హాజరైనారు.

కైకలూరు బైపాస్ రోడ్ వాలీబాల్ యువతకు బీఎస్ఆర్ క్రీడా సామగ్రి అందజేత

కైకలూరు,జూన్ 12 (వార్తాప్రభ) : కైకలూరు బైపాస్ రోడ్‌కు చెందిన వాలీబాల్ యువతకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీడీపీ నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు (బీఎస్ఆర్) క్రీడా ప్రోత్సాహకంగా వాలీబాల్ మరియు నెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఆర్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రాధాన్యత పెరగాలని, యువత శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్ష ణను పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే యువత చేపట్టే మంచి కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అంది స్తానని తెలిపారు. వాలీబాల్ మరియు నెట్‌ను అందుకున్న యువకులు బీఎస్ఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ క్రీడా అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, టీడీపీ నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

వెన్నుపోటుకు రెండేళ్లు.. గుడివాడలో హోరెత్తిన నిరసన గళం

● ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ గుడివాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీ.. భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు..

గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) : పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భం గా, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఈ ర్యాలీ చేపట్టారు. ఏలూరు రోడ్డు నుండి మార్కెట్ సెంటర్ వరకు సాగిన ఈ నిరసన ప్రదర్శనలో మాజీ మంత్రి కొడాలి నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు దారుణంగా మోసం చేశారని నాని మండిపడ్డారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ మాటను గాలికొదిలేశా రని నిరుద్యోగులకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసి నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం చలగాటమాడుతు ందని ఆరోపించారు. సంపద సృష్టిస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా లక్షల కోట్ల అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తోందని విమర్శించారు. తమ పార్టీని 'గొడ్డలి పార్టీ' అంటూ కూటమి నేతలు చేస్తున్న విమర్శలను కొడాలి నాని తిప్పికొట్టారు. 2029 ఎన్నికల్లో ప్రజలు పరశురాముడి గొడ్డలిని జగన్ మోహన్ రెడ్డికి అందిస్తారని, ఆ గొడ్డలితోనే జగన్ టిడిపికి రాజకీయ సమాధి కడతారన్నారు. నిజానికి టిడిపిదే పచ్చ గొడ్డలి పార్టీ అని వారి చరిత్ర అంతా వెన్నుపోటులే అని ఎద్దేవా చేశారు. అవినీతిలో కూరుకుపోయిన టిడిపి నేతలు, జగన్ చేతిలో ఉన్న గొడ్డలిని చూసి భయపడుతున్నారని నాని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి కొడాలి నాని నాయకత్వంలో జరిగిన ఈ ర్యాలీలో నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మానవత స్వచ్చంద సంస్థ ప్రమాణ స్వీకారం

గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) : 2026-27 సంవత్సర మానవత గుడివాడ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం సాయి విడిది ఫంక్షన్ హాల్ నందు యూనిట్ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ప్రముఖులు పిన్నమనేని బాబ్జి, మానవత రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు లు అతిథులుగా మానవత ఉమ్మడి కృష్ణజిల్లా సమన్వయ కమిటీ ఛైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ పరిరక్షణ కమిటీ ఛైర్మన్ దండమూడి జయలక్ష్మి, మాటూరి రంగనాధ్, నందివాడ మండల డైరెక్టర్ తుమ్మలపల్లి వాస్తవ్యులు గూడపాటి వెంకటేశ్వరరావు తదితరులు విచ్చే శారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ పాత కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. అనంతరం 2004 మానవత సంస్థ స్థాపించిన నాటి నుండి ఇప్పటివరకు సంస్త విస్తరించిన సేవలను, చేస్తున్న సేవలను వివరించారు. ప్రస్తుత అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి అభినందించి వారి సేవలను కొనియాడారు. నూతన అధ్యక్షులుగా నందమూరి పద్మజ, కార్యవర్గ సభ్యులుగా చింతలూరి సత్యనారాయణ, బచ్చు రాధాకృష్ణ. ఘంటసాల రామకృష్ణ, చలువాది వెంకట మోహన్, సామి రామ్మోహనరావు, మరడాని వెంకటేశ్వరరావు, గుళ్ళపల్లి శైలజ, విశ్వనాధం రమేష్ తదితరులు నియమితులయ్యారు. నూతన కార్యవరాన్ని మానవత ఛైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు పలువురు అభినందించారు.

కార్యకర్త కుటుంబానికి ఎంపీ భరోసా

ఏలూరు,జూన్ 12 (వార్తాప్రభ) : కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, చిన్నకామనపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి మండల ప్రధాన కార్యదర్శి నున్న సాయి కుమార్ ఇల్లు మంగళవారం అగ్నిప్రమాదానికి గురైంది. ఈ విషయం తెలుసుకున్న ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఫోన్ ద్వారా పరామర్శించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎంపీ భరోసా ఇచ్చారు. ఎంపీ ఆదేశాల మేరకు అగ్నిప్రమాదానికి గురైన నున్న సాయి కుమార్ నివాసాన్ని సందర్శించిన పార్టీ నేత మన్నే అశోక్ గజపతి రాజు రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సంఘీభావాన్ని తెలియజేసి, ధైర్యంగా ఈ కష్టకాలాన్ని ఎదుర్కోవాలని ఆకాంక్షించారు.

నరసప్ప చెరువు -పెద తుమ్మిడి రోడ్డుకు మోక్షం

● 2.40 కోట్లు మంజూరు ● స్పందించిన పవన్ కళ్యాణ్ కు గ్రామస్తుల కృతజ్ఞతలు

పెడన,జూన్ 12 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం లోని నరసప్ప చెరువుపెద తుమ్మిడి రోడ్డుకు మోక్షం కలిగింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ రోడ్డుకు 2. 40 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ రోడ్డుకత్వరలోనే మోక్షం కలగనుంది. నర్సప్ప చెరువు గ్రామ ప్రము-ఖుడు అడపాల లక్ష్మణస్వామి ఈ రోడ్డు దుస్థితి గురించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు వాట్సాప్ సందేశం పంపించారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ రోడ్డు అభివృద్ధి కోసం గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు. నిధులు మంజూరు విషయమై పంచాయతీరాజ్ డిఈ నగేష్ ను వార్తా ప్రతినిధి వివరణ కోరగా నిధులు మంజూరు అయ్యాయని మరో 15 రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ బాలసౌరి శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మాజీ శాసన సభ్యులు బూరగడ్డ వేద వ్యాస్ సహకారంతో రోడ్డు నిర్మాణం పూర్తి చేయించు కుంటామని ఆడపాల లక్ష్మణ స్వామి తెలిపారు.

గుడివాడ వాకర్స్ మజ్జిగ పంపిణి

- దాత మహంకాళి వీరశేఖర్

గుడివాడ,జూన్ 12 (వార్తాప్రభ) : ది గుడివాడ వాకర్స్ ఆధ్వర్యాన పూర్వాధ్యక్షులు ఎం. వీరశేఖర్ అత్త, మామలైన రిటైర్డ్ ఎంఇవో తిరుమలశెట్టి సంజీవరావు, రిటైర్డ్ మున్సిపల్ హిందీ పండిట్ ప్రసాదమ్మల పెళ్ళిరోజు సందర్భంగా డివిఎస్ కాంప్లెక్స్ వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ మరియు కూలింగ్ మినరల్ వాటర్ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంటా చంద్రశేఖర్, గవర్నర్ ఎలక్ట్ ఎంసిహెచ్ నారాయణరెడ్డి, మాజీ ఏఇపి బొగ్గరపు తిరుపతయ్య, మాజీ అధ్యక్షులు మహంకాళి వీరశేఖర్, డివి సత్యనారాయణ, స్వీట్ కొట్లు రాజు, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కృత్తివెన్ను,జూన్ 12 (వార్తాప్రభ) : రెండవ శనివారం నాడు సబ్ స్టేషన్ మెయింటెన్స్ లో భాగంగా నేడు లక్ష్మీపురం మరియు చెరుకుమిల్లీ సబ్ స్టేషన్ ల సరఫరా నిలిపివేయబడును అని సమయం: ఉదయం 8:00 టు 10:30 వరకు . దీని వలన లక్ష్మీపురం మరియు చెరుకు మిల్లీ సబ్ స్టేషన్ మీద ఉన్న గ్రామాలకు అంతరాయం కలుగును. కావున వినియోగదారులు గమనించి సహకరించగలరని జి గోవిందరావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

మల్లేశ్వరం పాల సంఘం అధ్యక్షురాలిగా గొర్ల సుభాషిణి

పెడన,జూన్ 12 (వార్తాప్రభ) : మల్లేశ్వరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షురాలిగా గొర్ల సుభాషినిణి ఎన్నికయ్యారు.పదిమంది డైరెక్టర్ లకు గాను ఎనిమిది మంది సమావేశానికి హాజరయ్యారు.వీరి నుంచి శుభాషిణి ని సంఘం అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు మల్లేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ చెన్ను శ్రీనివాస్ జొన్నలగడ్డ కొండా సంఘం డైరెక్టర్ లు కందుల పోతురాజు గంగుమోలు సాయి కృష్ణ జొన్నలగడ్డ రాధాకృష్ణ పేపేటి వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు బడుల్లో నాణ్యత లేని విద్య...?

● ఎల్ కె జి నుంచి టెన్త్ వరకు ఇంగ్లీష్ మీడియం లో చదివినా ఇంగ్లీష్ లో మాట్లాడటం రాదాయే..

● వేలకు వేలు ఫీజులు కట్టినా..నాన్యతలేని విద్యే ● అనుభవం...అర్హతలేని ఉపాధ్యాయులే ఎక్కువ

●పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

మైలవరం /జి.కొండూరు,జూన్ 12 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ జిల్లా మైలవరం, జి.కొండూరు మండలాల్లోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లలో విద్యార్థులకు నాణ్యమై న విద్య అందటం లేదు.చాలావరకు అర్హత, అనుభవం లేని ఉపాధ్యాయలే ఉన్నారు.తక్కువ జీతాలతో అనుభవం లేని ఉపాధ్యాయులను నియమించు కుంటున్నాయి.టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివి ఇంటిదగ్గర ఖాళీగా ఉంటున్న కొందరు మహిళలకు రూ.3 వేలు, రూ. 4 వేలు మహాఐతే రూ. 5వేలు కు మించి జీతాలు ఇవ్వని పాఠశాలలే ఎక్కువ. ఇంత తక్కువ జీతానికి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవారు పిల్లలకు ఏ మేరకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నదే తల్లిదండ్రుల ప్రశ్న.దీని వలన విద్యార్థుల చదువు పై ప్రభావం పడే అవకాశం లేకపోలేదు.కొన్ని, కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను బట్టీ చదువులకు అలవాటు చేస్తారు.ఈ బట్టీ చదువులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడదు. ఐదవ తరగతికి వచ్చిన పిల్లలకు కనీసం ఫండమెంటల్స్ కూడా రావడం లేదు.

ఎల్ కె జి నుంచి టెన్త్ వరకు ఇంగ్లీష్ మీడియం లో చదివినా ఇంగ్లీష్ లో మాట్లాడటం రాదాయే.. మైలవరం, జి.కొండూరు మండలాల్లోని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇంగ్లీష్ మాట్లాడటం కూడా రావడం లేదు.పేరుకే ఇంగ్లీష్ మీడియం స్కూల్స్. ఒకే స్కూల్లో ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థు లు కూడా ఇంగ్లీషులో మాట్లాడలేకపోతున్నారు. ఏదైనా స్కూల్ ఫంక్షన్లలో, పేరెంట్స్ మీటింగ్ లలో ఒకరిద్దరు పిల్లలకు ఇంగ్లీష్ బట్టీపట్టించి స్టేజీలపై ఇంగ్లీషులో మాట్లాడిస్తున్నారు.అది చూసి తల్లిదండ్రులు మా పిల్లలు ఎంత బాగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారో అని సంబరపడుతు న్నారు.వేలకు వేల ఫీజులు కడుతున్న ఆ స్థాయి లో విద్యార్థులకు చదువు అందడంలేదు.

మౌలిక సదుపాయాలు మృగ్యం: కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజులు తీసుకుంటున్నప్పటికీ పాఠశాలలో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపా యాలు సరిగా లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు. రేకుల షెడ్డుల్లో చదువులు, టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు సతమత మవుతున్నా రు.గాలి, వెలుతురు సరిగ్గా ఆడని ఇరుకైన గదుల్లో పదుల సంఖ్యలో విద్యార్థులను కుక్కి బోధిస్తున్నారు.ఆటస్థలాలు లేని పాఠశాలలే అధికం. నిబంధనలకు విరుద్ధంగా ఇరుకైన సందుల్లో, బహుళ అంతస్తుల భవనాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నారు. అత్యధిక పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక భద్రత) అనుమతులు లేవు. ఏ ప్రమాదమైనా జరిగితే విద్యార్థులు బయటకు వచ్చేందుకు కనీసం అత్యవసర ద్వారాలు (Emergency Exits) కూడా లేకపోవడం గమనార్హం.

కొరవడిన పర్యవేక్షణ: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరబడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.బుక్స్ కి, స్కూల్ ఫీజు అంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం చలనం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమని అడిగితే తల్లిదండ్రులు ఒక్కరూ కూడా మా దృష్టికి తీసుకురావడం లేదని విద్యాశాఖ అధికారులు చెప్పడం విశేషం.

కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లలో పిల్లలకు నాణ్యమైన విద్య అందటంలేదని సాధారణంగా వినిపిస్తున్న మాట.కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మంచి విద్యను అందిస్తున్న ప్పటికీ, మరికొన్ని మాత్రం ఫీజులు ఎక్కువగా వసూలు చేసి నాణ్యత లేని విద్యను అందిస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.దీనికి కారణం అర్హత, అనుభవం లేని ఉపాధ్యాయలే అని చెప్పడం అతిశయోక్తి కాదు.జి.కొండూరు, మైలవరం మండలాల పరిధిలో ఉన్న ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం ఇంటర్మిడియేట్, గ్రాడ్యుయేట్ కూడా పూర్తి చేయని వారిచేత విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాభోదన చేయించడం విచిత్రంగా ఉంది.ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యం సబ్జెక్ట్స్ పై కనీస అవగాహన లేని వాళ్ళను తక్కువ వేతనం ఇచ్చి బోధనచేయిస్తూ తల్లిదండ్రులను నిలువునా మోసం చేస్తున్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

● జిల్లా ఇన్‌చార్జి డీఆర్ఓ పి. పోతురాజు ● ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో అర్జీల స్వీకరణ

పెడన,జూన్ 12 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గంలో గత నాలుగు వారాలుగా అందిన అన్ని పిటిషన్లను పూర్తిస్థాయిలో పరిష్కరించి తదుపరి ఫిర్యాదులు లేకుండా చూడాలనేదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి డీఆర్ఓ పి. పోతురాజు పేర్కొన్నారు. గత నాలుగు వారాల్లో అందిన పిటిషన్లపై తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా స్థాయి గ్రీవెన్స్ సమావేశంలో సమీక్షిస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా రెవెన్యూ అధికారి నియోజకవర్గ కేంద్రమైన పెడనలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ మేరకు ఆయన బందరు ఆర్డీవో కే సాంబశివరావు జెడ్పీ సీఈవో డాక్టర్ జే అరుణ డిప్యూటీ సీఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్ తో కలిసి అర్జీలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పెడన నియోజకవర్గంలో నాలుగో వారంగా ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత మూడు వారాల్లో అందిన పిటిష న్లపై సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాయని నాలుగో వారానికి అర్జీల సంఖ్య కూడా తగ్గడం సమస్యల పరిష్కారానికి నిదర్శనమన్నారు. అంది న ప్రతి పిటిషన్‌ను పోర్టల్‌లో నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పిటిషన్ల పరిష్కార ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి జిల్లా కలెక్టర్లు నిరంతరం సమీక్షిస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్య స్థితిగతు లను వివరించడంతో పాటు, పరిష్కారం సాధ్యం కాని సందర్భాల్లో కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. గత నాలుగు వారాలుగా అందిన అన్ని పిటిషన్లను పూర్తిస్థాయిలో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారంతో అర్జీల సంఖ్య తగ్గింది -జెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ..జెడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో నాలుగు వారాల పాటు ప్రత్యేక ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెడన నియోజకవర్గ ప్రత్యేక అధికారిగా గత నాలుగు వారాలుగా ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడం వల్ల ప్రస్తుతం అర్జీల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఇది కార్యక్రమ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించి, వారికి మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.

అర్జీలలో కొన్ని: పెడన పట్టణంలోని 12, 13 వార్డులలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో సుమారు 70 కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానిక ప్రజలు వినతిపత్రం సమర్పించారు. కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురుగునీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ప్రజారోగ్యం దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుని డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.పెడన పట్టణం 11వ వార్డులోని ఎన్టీఆర్ కాలనీ నివాసితులు తమ ప్రాంతంలో చాలా కాలంగా తక్కువ వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిపత్రం సమర్పించారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గృహ అవసరాలు, విద్యుత్ పరికరాల వినియోగంలో ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారంగా కాలనీలో 3-ఫేజ్ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని కోరారు. పెడన పట్టణ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన కబేళాను వినియోగంలోకి తీసుకురాక మూసివేయడం వల్ల పురపాలక సంస్థకు ఆదాయం కోల్పోవడంతో పాటు కొందరు యజమానులు ఇళ్ల వద్దే జంతువులను వధించి మాంసం విక్రయిస్తున్నారని ఫిర్యాదు అందింది. ఈ అంశంపై విచారణ జరిపి కబేళాను పునరుద్ధరించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పెడన పట్టణంలోని 16వ వార్డులో ఉన్న చేపల మార్కెట్‌లో వారపు సంతకు దూర ప్రాంతాల నుంచి వ్యాపారులు వస్తున్నప్పటికీ వారికి సరైన వసతులు లేక ఎండ వానలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పురపాలక సంస్థ సుంకాలు వసూలు చేస్తున్న నేపథ్యంలో వ్యాపారుల సౌకర్యార్థం మార్కెట్ వద్ద షెడ్లు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండయ్య డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్ డి ఎల్ పి ఓ రజావుల్లా తహసీల్దారులు ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుర్షిద్ కుటుంబ సభ్యులు చేయూత అందించిన మానవతా సేవా సంస్థ

---- 20వేలు నగదు సాయం

పెడన,జూన్ 12 (వార్తాప్రభ) : ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని వారి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని స్టార్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హషిమ్ బేగ్ పేర్కొన్నారు. పెడన పట్టణానికి చెందిన సహాయ ఫౌండేషన్ సభ్యురాలు మానవతావాది తెలుగుదేశం పార్టీ నాయకురాలు కుర్షిద్ బేగం- అనిల్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటన తెలిసిందే. ఈ క్రమంలో స్టార్ విద్యాసంస్థల యాజమాన్యం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ తరపున కుర్షిత్ కుమారులు ఆదిల్- అఖిల్ కు 20వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా స్టార్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీరామ్ హాషిమ్ మాట్లాడుతూ మృతురాలు కుర్షిద్ బేగం గొప్ప మానవతవాది అని ఆమె అనేక సేవ కార్యక్రమాలలో భాగస్వామి అయి ఎంతోమందికి చేయూత అందించారని గుర్తు చేశారు. కుర్షిద్ దంపతులురోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడం బాధాకరం అన్నారు. అనాధలుగా మారిన కుర్షిద్ కుమారుల కు మానవతావాదులు అండగా నిలిచి చేయూత అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేయూత అందించిన వారిలో స్టార్ విద్యాసంస్థల డైరెక్టర్ స్వామి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కిషోర్ సీనియర్ పాత్రికేయులు ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రంటో ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ ఆర్గనైజేషన్

-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డా. డి శ్రీను

విజయవాడ,జూన్ 12 (వార్తాప్రభ) : ఫోరమ్ ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ కన్వీనర్ ఉపాధ్యాయ సేవా సేవాదళ్ డాక్టర్ డి.శ్రీను ఎంపిక చేయ బడ్డారు ఉన్న సభ్య సంఘాలు ఈ రోజు జరిపిన జూమ్ మీటింగ్ ద్వారా ఈ ఎన్నిక ను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ అన్ని కేడర్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో రిజిస్టర్ సంఘాలతో ఒక బలమైన వేదికను ఏర్పాటు చేస్తున్నామన్నారు.తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఫ్రంట్ ప్రతి నిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.రాజధాని లో అన్ని కార్యాలయాలకు అందు బాటు లో ఉంటూ ఉపాధ్యాయ సమస్యలపై ఎప్పటికప్పుడు తగిన విధంగా స్పందిస్తూ ఉన్నతాధికారులతో సంబంధాలు కలిగిన సీనియర్ నాయకులు. డాక్టర్ డి.శ్రీను స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అవ్వడశీ పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు ఉపాధ్యాయులు డెమొక్రటిక్ పిఆర్టియు శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన విజయోత్సవాలు

హనుమాన్ జంక్షన్,జూన్ 12 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల పరిపాలన సంక్షేమం, అభివృద్ధితో దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా వీరవల్లి గ్రామంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి మూడు పార్టీల అధ్యక్షులు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మాజీ పిఎసిఎస్అధ్యక్షులు లంక సురేంద్ర మోహన బెనర్జీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రజల ఆశలకు తగినట్టు, రాష్ట్రీ అభివృద్ధి, సంక్షేమంతో సమతూకంతో కొనసాగిస్తుంది అన్నారు, పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని ఉమ వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్న మాటప్రకారం ఫెంచనలు పెంచిదని, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళాలకు ఉచిత బస్ ప్రయాణం, తల్లికి వందనం కింద పాఠశాల ప్రతి విద్యార్థికి 15,000/- రూపాయలు, విద్య వ్యవస్థలో విప్లవతమ్మక మార్పులకు శ్రీకారం చుట్టింది అని, పారిశ్రామిక అభివృద్ధితో మరింత అభివృద్ధి, కూటమి పాలన ఐదు ఏళ్ళు రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి మూడు పార్టీల అధ్యక్షులు అమృతపల్లి సూర్యనారాయణ ,కుంకునోల శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ మండాది రవీంద్ర, బూత్ ఇంచార్జిలు నళినీకాంత్ ,రామకృష్ణ , రాజేష్, లంక అజయ్ ,శివాజీ, శ్రీధర్ కూటమి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక పాలన... పరిణామాత్మక నాయకత్వం

భారత ప్రజాస్వామ్య చరిత్రలో 2026 జూన్ 10న ఓ కొత్త అధ్యాయం పూర్తయింది. శ్రీమాన్ నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానమంత్రిగా 4,399 రోజుల నిరంతరాయ పాలన ద్వారా ఆ తేదీ నాటికి చరిత్ర సృష్టించారు. అత్యంత సుదీర్ఘకాలం పదవిలో కొనసాగిన ప్రధానిగా నమోదైన ఈ రికార్డు దేశ పురోగమనంపై ఆయన అచంచల నిబద్ధతను చాటిచెబుతోంది. ప్రజా సంక్షేమం, వారి ఆకాంక్షలపై ఆయన స్థిరమైన అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది. అలాగే, దూరదృష్టి గల ఆయన నాయకత్వంపై దేశ ప్రజల చెక్కుచెదరని నమ్మకాన్ని, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

వ్యాసకర్త :
-- సి.పి.రాధాకృష్ణన్
భారత ఉప రాష్ట్రపతి

పరిణామాత్మక నాయకత్వానికి 4,399 రోజులు పూర్తి... కొనసాగింపు.. సుపరిపాలన తోపాటు 'దేశమే ప్రధానం' అనే సూత్ర నిబద్ధతగల ప్రధాన సేవకుడుగా శ్రీమాన్ నరేంద్ర మోదీ దేశంలో అసాధారణ రూపాంతరీకరణ శకానికి నాంది పలికారు. ఒకనాడు అత్యంత అమానుష బానిసత్వ పీడనను నిర్మూలించి, లక్షలాది ప్రజానీకం ఆత్మగౌరవంతో జీవించేలా చేసిన అబ్రహం లింకన్ నాయకత్వ పటిమను మానవాళి చరిత్ర నేటికీ గౌరవిస్తున్నది. అదే తరహాలో 25 కోట్ల మందికి పైగా ప్రజలను దుర్భర పేదరికం నుంచి విముక్తం చేసిన శ్రీ నరేంద్ర మోదీని కూడా భవిష్యత్తరాలు స్మరించుకుంటాయి. ఆయన దార్శనికత, అవిరళ కృషి, పరిణామాత్మక పాలన వల్ల అసంఖ్యాక కుటుంబాలకు అవకాశాలు అందివచ్చాయి. ఆత్మగౌరవం, ఆకాంక్షలకు సాధికారత సహా ఆర్థిక స్వేచ్ఛ, మెరుగైన భవిష్యత్తుకు భరోసా లభించింది. మానవాళి సేవలో ఆయన కృషి ఓ కీలక ఘట్టంగా చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మరోవైపు ఆయన చేపట్టిన వినూత్న కార్యక్రమాలు విద్య, గృహ వసతి, పారిశుధ్యం, ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత తదితరాల ద్వారా లక్షలాది ప్రజలకు గౌరవాన్ని, సామాజిక భద్రతను కల్పించాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజారోగ్య కార్యక్రమాలలో ఒకటైన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 44 కోట్ల మందికి పైగా పౌరులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ భరోసా లభించింది. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా 12 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు నేడు సురక్షిత, విశ్వసనీయ తాగునీటి సరఫరా సదుపాయం కలిగింది. బిందెడు నీటికోసం బండెడు దూరం నడిచే ప్రయాస తప్పి.. ముఖ్యంగా మహిళలకు జీవన నాణ్యత మెరుగుపడింది. అంతేగాక 2020 నుంచి ఉచితంగా ఆహార ధాన్యాల నిరంతర పంపిణీతో దాదాపు 80 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత లభించడం వల్ల దుర్బల వర్గాలు వెనుకబాటు నుంచి విముక్తమయ్యాయి. దేశవ్యాప్తంగా 4 కోట్లకు పైగా కుటుంబాలకు సురక్షిత, శాశ్వత సొంత ఇంటి కల సాకారమైంది. ఇది వారిలో భద్రత భావాన్ని, గౌరవాన్ని కలిగించి, భవిష్యత్తుపై ఆశలు చిగురించేలా చేసింది. ప్రతి భారతీయుడి సంక్షేమం దిశగా ఆయన తిరుగులేని నిబద్ధతకు, మానవీయ దృక్పథ సహిత పాలనకు ఈ కార్యక్రమాలన్నీ శాశ్వత ప్రతీకలుగా నిలుస్తాయి. సమాజంలోని ప్రతి వర్గం- మహిళలు, యువత, రైతులు, అణగారిన వర్గాల ప్రజానీకం మొత్తానికీ ప్రధాని మోదీ దార్శనికత సాధికారతనిచ్చింది. దేశవ్యాప్తంగా 3 కోట్ల మందికి పైగా మహిళలు లక్షాధికారులుగా ఆవిర్భవించడం, మహిళల సారథ్యంలో అభివృద్ధి సూత్రం ఆయన దార్శనిక తకు ఒక శక్తిమంతమైన నిదర్శనం. నారీశక్తి అభ్యు న్నతి దిశగా చేపట్టిన కార్యక్రమాలు దేశ పురోగమ నంలో మహిళలు మరింత కీలక పాత్ర పోషించేలా తోడ్పడ్డాయి. కొత్త 'ఐఐటీ'లు, ఎయిమ్స్, వైద్య కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థల స్థాపనతో భారత విద్యా, ఆరోగ్య సంరక్షణ రంగాలు గణనీయంగా విస్తరించి యువతరానికి అపార అవకాశాలను సృష్టించాయి. అదే సమయంలో అద్భుత మౌలిక సదుపాయాల విప్లవానికి యావద్దేశం సాక్ష్యంగా నిలిచింది. వందే భారత్ రైళ్లు, విమానాశ్రయాలు, రహదారులు, రైల్వే స్టేషన్ల సత్వర విస్తరణ తదితరాల నుంచి మారుమూల ప్రాంతాలకు అనుసంధానం కల్పించే వినూత్న ప్రాజెక్టుల దాకా ఓ ఆధునిక, అనుసంధానిత, ఆకాంక్షభరిత భారత్‌కు ఆయన నాయకత్వం పునాది వేసింది. ఈ విజయాలన్నీ దేశంలో ఆర్థిక వృద్ధిని వేగిరపరచడమే కాకుండా లక్షలాది పౌరుల జీవన నాణ్యతను కూడా మెరుగుపరిచాయి. డిజిటల్ ఆవిష్కరణలు, సెమీ-కండక్టర్ అంతరిక్ష సాంకేతికత, టీకాల రూపకల్పన, మొబైల్ తయారీ రంగాల్లో భారత్ ప్రపంచ అగ్రగామిగా రూపొంది, ఆధునిక సాంకేతికతల రీత్యా అంతర్జాతీయ స్థాయిని మరింత పెంచుకుంది.

సంప్రదాయ సహిత వికాసం... తమిళ వారసత్వానికి గౌరవం.. తమిళనాడు ముందంజ.. ప్రగతి.. సంప్రదాయం పరస్పర విరుద్ధాలు కావు... పరస్పరాశ్రితాలనే దృఢ విశ్వాసమే సమకాలీన నాయకులతో పోలిస్తే ఆయన ప్రత్యేకతను చాటుతుంది. "వారసత్వ సహిత వికాసం" అనే దూరదృష్టి గల ఆయన, ఏ దేశమైనా తన నాగరిక వారసత్వంతో లోతుగా ముడిపడి ఉంటూనే వేగంగా పురోగమించగలదని నిరూపించారు. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, తయారీ సహా సామాజిక సంక్షేమం వంటి రంగాల్లోనూ ఆయన సారథ్యాన భారత్ పరిణామాత్మక ప్రగతిని సాధించింది. అదే క్రమంలో ప్రాచీన సంస్కృతి, భాషలు, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ ప్రతిష్ట ఇనుమడించాయి. పవిత్ర క్షేత్రాల పునరుద్ధరణ, సాంస్కృతిక చిహ్నాల పునరుజ్జీవనం, ప్రాచీన భాషలకు గౌరవం, అమూల్య కళాఖండాల పరిరక్షణ తదితరాల విషయంలోనూ ఆధునిక ఆకాంక్షలు, శాశ్వత విలువల అరుదైన సమ్మేళనాన్ని ఆయన పాలన ప్రతిబింబిస్తుంది. ప్రధానమంత్రి శ్రీ మోదీ విధానం దేశ పురోగమనాన్ని వినూత్నంగా నిర్వచించింది. దేశ వాస్తవిక వృద్ధికి ఆర్థిక ప్రగతి ఒక్కటే ప్రమాణం కాదని ఆయన స్పష్టం చేశారు. వారసత్వ పరిరక్షణ, దాన్ని భావితరాలకు సంక్రమింపజేసే సామర్థ్యం కూడా అందుకు కొలబద్ద కాగలదని నిరూపించారు. ఘనమైన గతం వెన్నుదన్నుగా భవిష్యత్తులోకి ధైర్యంగా పాదంమోపే ఆత్మవిశ్వాసంతో కూడిన భారత్ పునరుజ్జీవనానికి ఆయన నిర్దేశించిన "వారసత్వ సహిత వికాసం" మార్గదర్శక సూత్రంగా మారింది. తమిళనాడుతోపాటు అంతర్జాతీయంగా విస్తరించిన తమిళ సమాజం ఈ సిద్ధాంతంతో అత్యధిక లబ్ధి పొందాయి. వారి సుసంపన్న భాషా, సాంస్కృతిక, నాగరిక వారసత్వానికి ప్రధానమంత్రి శ్రీ మోదీ నాయకత్వంలో అసాధారణ గుర్తింపు, మద్దతు లభించాయి. చెన్నై మెట్రో రైలు విస్తరణ, చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వే, తమిళనాడు రక్షణ పారిశ్రామిక కారిడార్, ఓడరేవులు-విమానాశ్రయాల ఆధునికీకరణ, జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి, సరికొత్త పంబన్ రైలు వంతెన వంటివి ప్రధాని శ్రీ మోదీ నేతృత్వాన తమిళనాడు పరిణామాత్మక ప్రగతికి తోడ్పడిన కొన్ని కార్యక్రమాలు. భారత దేశంలో సముద్రంపై తొలి నిట్టనిలువుగా లేచే పంబన్ రైలు వంతెన ప్రారంభోత్సవం ఓ కీలక ఘట్టంగా నిలుస్తుంది. భారత ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీక అయిన ఈ వంతెన రామేశ్వరం పుణ్యక్షేత్రానికి అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. ఇక స్వయసమృద్ధ భారత్ దృక్కోణాన్ని దృఢంగా కొనసాగించడం వల్ల, ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్లు, ఐఫోన్ తయారీ తదితరాలకు తమిళనాడు ఒక ప్రసిద్ధ కూడలిగానూ ఆవిర్భవించింది. తమిళ భాష, సంస్కృతి, వారసత్వాలను శ్రీమాన్ నరేంద్ర మోదీ తరహాలో ఇంత నిలకడగా, విస్తృతంగా, ప్రపంచవ్యాప్త ప్రాచుర్యంతో మునుపటి ప్రధానమంత్రులెవరూ ముందుకు తీసుకెళ్లలేదు. తమిళ నాగరికతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆయనొక కొత్త గుర్తింపు తెచ్చారు. దేశవిదేశాల్లో తమిళ భాష ప్రాచీనతను, సాహితీ వైభవాన్ని ఆయన నిరంతరం కీర్తించడం ప్రపంచవ్యాప్త తమిళుల హృదయాలను గాఢంగా హత్తుకుంది. మహనీయుడైన ప్రాచీన తమిళ సాధువు 'కణియన్ పూంగుణ్రనార్' ప్రవచించిన "యాత్తుం ఊరే.. యావరుమ్ కేళిర్" (అన్ని ఊళ్లూ నావే... అందరూ నా వారే) అనే నిత్యసత్య వాక్కును ఐక్యరాజ్యసమితిలో ఆయన ఉచ్చరించిన క్షణం తమిళ నాగరికతకు, భారతదేశానికి ఎంతో గర్వకారణం. ఈ గంభీర సందేశాన్ని అంతర్జాతీయ వేదికపైకి తేవడం ద్వారా, తమిళ సంస్కృతిలో, దాని సుసంపన్న నాగరిక వారసత్వంలో నిబిడీకృతమైన కాలాతీత మానవతా విలువలను ఆయన ప్రపంచానికి చాటారు. కార్ల్ మార్క్స్‌కు శతాబ్దాల ముందే తమిళులు "యావత్ మానవాళి ఒకటే"నని ఉదాత్త భావనను సమర్థించారని ప్రపంచ ప్రజానీకం కూడా ఇప్పుడు గ్రహించింది. "వసుధైవ కుటుంబకం" మూలాలు కూడా ఇందులో కనిపిస్తాయి. ఇక కాశీ తమిళ సంగమం, సౌరాష్ట్ర తమిళ సంగమం వంటి కార్యక్రమాలు సాంస్కృతిక బంధాలను బలోపేతం చేస్తూ, దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చే శాశ్వత నాగరికతా బంధంతో పెనవేశాయి. భారత ప్రజాస్వామ్య, నాగరికతా వారసత్వానికి తమిళనాడు చేసిన సేవకు మన కొత్త పార్లమెంటు భవనంలో సెంగోల్ ప్రతిష్ఠాపన తగిన గుర్తింపు. గంగైకొండ చోళపురంలో ప్రధానమంత్రి శ్రీ మోదీ పర్యటన చోళుల వారసత్వ ఘనతను చాటిచెప్పింది. ఇటీవల ఆనైమంగళంలోని చోళుల కాలం నాటి రాగి ఫలకాలు సహా, విదేశాల నుంచి అమూల్య కళాఖండాలు, పురాతన వస్తువులను స్వదేశం రప్పించేందుకు చేపట్టిన కార్యక్రమాలకు విస్తృత ప్రశంసలు లభించాయి. ఆలయాలు, వారసత్వ ప్రదేశాలు, ప్రాచీన సాహిత్యం, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణ దిశగా చేయూత సహా ఇతరత్రా ఆయన చేసిన కృషి తమిళ నాగరికతకుగల అంతర్జాతీయ స్థాయిని కొత్త ఎత్తులకు చేర్చాయి. తమిళ భాష, సంస్కృతిపై ఆయనకు గల నిరంతర గౌరవాన్ని ప్రతిబింబించాయి.

ఉపసంహారం.. ప్రతి యుగంలోనూ సమకాలీన హద్దులకు ఆవలి అంచులను స్పృశించగల దార్శనికత, కార్యాచరణ గల నాయకులు చరిత్రలో అరుదుగా కనిపిస్తుంటారు. ఒక దేశ భవిష్యత్తును తీర్చిదిద్ది, తరతరాలకూ స్ఫూర్తినిస్తారు కాబట్టే అలాంటి 'యుగపురుషులు'గా భావితరాలు గుర్తుంచుకుంటాయి. ఆ కోవలోనే పరిణామాత్మక నాయకత్వం, జాతి ప్రగతిపై అకుంఠిత దీక్ష, ప్రజలకు అవిశ్రాంత సేవ వంటి సుగుణాలున్న సమకాలీన భారత వాస్తవ 'యుగపురుషుడు'గా ఆయనను అభివర్ణించడంలో అతిశయోక్తి లేదు. ఆయన సమర్థ నాయకత్వం ఈ దేశాన్ని 2047 నాటికి 'వికసిత భారత్'గా రూపుదిద్దగలదన్నది నా ప్రగాఢ విశ్వాసం.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188